CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక
బుధవారం | తెలంగాణ
17 జూన్ 2026
cknews@gmail.com

Follow:
@cknews

## ఎరువులు, విత్తనాలపై భరోసా ఏదీ?

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నైరుతి ప్రవేశించినా ఇప్పటికీ ఆశించిన వర్షాలు పడడం లేదు. రైతులు ఖరీఫ్‌కు సన్నద్ధం అవుతున్నా, అప్పుడే తొందరపడవద్దని, విత్తనాలు వేసుకోవద్దని వ్యవసాయాధికారులు హెచ్చరి స్తున్నారు. మరోవైపు సన్నరకాలను, డిమాండ్ ఉన్న వంగడాలనే వేయాలని తెలంగాణ ప్రభుత్వం తాజాగా సూచించింది. నిజానికి ఏ పంటలు వేయాలో రైతులకు సూచించి, అందుకు అనుగుణంగా ఎరువులు, విత్తనాలను సరఫరా చేసే విధానం అవంబించి ఉంటే ఇవాళ వ్యవసాయ సంక్షోభం ఉండేది కాదు. ఏ భూములు ఏ పంటలకు అనువో ఇన్నేళ్లయినా గుర్తించి, రైతులను వ్యవసాయానికి అనుగుణంగా సన్నదం చేయడంలో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. మరోవైపు ఎల్‌నినో భయ పెడుతున్న వేళ రైతులకు తగిన సూచనలు, సలహాలు చేయడం లేదు. ప్రణాళికలు సిద్ధం చేయడం లేదు. అందుకే ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఏటా రైతులు బలవుతున్నారు. నీటి లభ్యత, భూముల వివరాల ఆధారంగా పంటలు పండించే పద్ధతి కానరావడం లేదు. రైతులు కూడా తమకు తెలిసిన వరిని పండిస్తున్నారు. డిమాండ్ ఉన్న పంటలు పండించి, ఆర్థికంగా ఎదగడం లేదు. కాగా ఈ ఏడాది సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదవుతుందని ఐఎండి. అంచనా వేసింది. ఎల్‌నినో రాష్ట్రంపై ప్రభావం చూపుతుందని రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు వెల్లడించాయి. అందుకు తగ్గ ప్రణాళికలతో సన్నద్ధం కావాలని ఆదేశించినా., అదేమిటో రైతులకు బోధపడడం లేదు. రాష్ట్రంలో అత్యధికంగా వ్యవసాయం సాగేది ఖరీఫ్‌లోనే. నిరుడు పంటల సరళిలో మార్పులు చోటు చేసుకున్నప్పటికీ మొత్తంగా విస్తీర్ణ పరంగా సాధారణ సాగు నమోదైంది. అయితే వర్షాభావం, అకాల, భారీ వర్షాలు, తుపాన్లతో పంట నష్టాలు సంభవించి అన్నదాతలను ఆర్థికంగా నష్టపరిచాయి. కీలక సమయంలో వర్షాల్లేక కొన్ని ప్రాంతాల్లో పంట నష్టం వాటిల్లింది. ఖరీఫ్‌లో డ్రై స్పెల్ వందల మండలాలల్లో తిష్ట వేసినా ప్రభుత్వం కేవలం పెద్దగా పట్టించుకోలేదు. ఎపిలో రబీలో దుర్భిక్ష పరిస్థితులు విస్తరించగా 51మండలాల్లో కరువును ప్రకటించి చేతులు దులుపుకుంది. ప్రకటించిన మండలాల్లో కూడా రైతులకు ఎలాంటి ప్రత్యేక సహాయమూ చేయలేదు. ఇంకో వైపు ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో రైతులకు ఏ పంటకూ ధర రాక, ధర ఇప్పించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టక రైతులు నష్టాలను చవిచూశారు. కేంద్రం కూడా ఒక పద్ధతి ప్రకటించడం లేదు. ఎల్‌నినోతో ఏ పంటలు వేసుకోవాలో, దేనికి మద్దతు ఇస్తరో తెలియడం లేదు. తెలంగాణలో మక్కజొన్న, జొన్న పంటలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. వాటికి గిట్టుబాటు ధరలు లేక తల్లడిల్లారు. పంటలు కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఖరీఫ్ ముంచుకొస్తున్నా, నేటికీ సక్రమంగా ధాన్యం సేకరణ జరగలేదు. ఇకపోతే ఈఖరీఫ్‌లో సేద్యానికి రైతులకు అత్యవసరంగా కావాల్సినవి నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, క్రిమిసంహారక మందులు, పెట్టుబడులు. రైతులకు అవసరమైన మొత్తం విత్తనాల్లో ప్రభుత్వం రాయితీపై అందించేవి 30 శాతమే. అవీ కొన్ని పంటలకే పరిమితం. ఎపిలో వేరుశనగ విత్తనాల పంపిణీ ఏర్పాట్లు ఆలస్యమయ్యాయి. వరి, కందులు, ఇతర అపరాలూ అంతే. పచ్చిరొట్ట పంట విత్తనాలిస్తున్నామంటున్నా బహిరంగ మార్కెట్ ధరలే రాయితీ విత్తనాలకూ నిర్ణయించారు. రాయితీ విత్తనాల పంపిణీ యావత్తూ అదే తీరు. సీజన్ ప్రారంభా నికి ముందు నుంచీ కేంద్రం ఆదేశాలతో యూరియా, డిఎపి వాడకాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్‌లని, కార్డులని, పైలెట్ ప్రాజెక్టులని ప్రహసనం లేవనెత్తి రైతుల్లో, ముఖ్యంగా కౌలు రైతుల్లో గుబులు రేపింది. నిరుడు ప్రభుత్వ ముందుచూపు లేక యూరియా దొరక్క రైతులు ఇబ్బంది పడగా, ఆ పరిస్థితులే ఇం కా కొనసాగుతున్నాయి. నకిలీ, కల్తీ, అనుమతుల్లేని పత్తి విత్తనాల బెడద ఉండనే ఉంది. కేంద్రం పెంచిన డీజిల్, పెట్రోలు ధరలు, ఎరువుల ధరలు రైతాంగాన్ని కుంగదీస్తున్నాయి. తొలకరి సంకేతాలతో రైతన్నలు సాగుకు సిద్ధమయ్యేందుకు కావాల్సిన పెట్టుబడులు సమకూర్చడంపై ప్రభుత్వంలో నెలకొన్న స్తబ్దత ఆందోళన కలిగిస్తుంది. ఎపిలో కౌలు రైతులకు రెండేళ్లల్లో ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఈసారైనా ఇస్తారో లేదో తెలీదు. కౌలు రైతులకు గుర్తింపు కార్డుల ఊసే లేదు. నిరుడు అక్టోబర్‌లో మొంథా తుపాన్ రాగా నేటికీ రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. పంటల బీమా సొమ్ము లేదు. కరువు మండలాల్లో రైతులకు పరిహారం లేదు. రెండేళ్లల్లో రైతులకు సున్నా వడ్డీ రూపాయి కూడా విడుదల చేయలేదు. వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలు పుస్తకాలకే పరిమితం అయ్యింది. ప్రాజెక్టుల కింద నీటి విడుదలకు షెడ్యూల్ ఇచ్చినా ఎల్‌నినో, వర్షాభావాలను పరిగణనలోకి తీసుకోవాలి. సేద్యం సజావుగా సాగాలంటే రైతుల అవసరాలన్నింటినీ తీర్చేందుకు ప్రభుత్వంలో చిత్తశుద్ధి, ముందుచూపు, సన్నద్ధత అవసరం. ఇకపోతే తెలంగాణలో ప్రభుత్వం తీరు సక్రమంగా కనిపించడం లేదు. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ మార్కెట్‌లోనూ డిమాండ్ ఉన్న 8 రకాల మేలైన వరి వంగడాలనే సాగు చేసేలా రైతులను ప్రభుత్వం ప్రోత్సహించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆచార్యులు, శాస్త్రవేత్తలు సూచించారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సబ్‌కమిటీ ఎనిమిది రకాల వంగడాలను సాగు చేయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తలు మంత్రులకు సూచించారు. ఈ వంగడాలకు మార్కెట్‌లో ఉన్న డిమాండ్ వల్ల ప్రభుత్వ మద్దతు ధర కంటే చాలా ఎక్కువ ధర లభించే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా, యూర్‌పలలో ఈ బియ్యానికి విపరీతమైన ఆదరణ ఉందని, వీటికి విత్తనాల కొరత కూడా లేదని వివరించారు. అంతర్జాతీయ మార్కెట్ ధరల్లో వచ్చే ఒడిదొడుకుల నుంచి రైతులకు రక్షణ లభించాలన్నా ఈ 8 రకాల సాగు ఒక్కటే మార్గమని తెలిపారు. రాష్ట్రంలో సాగవుతున్న అన్నిరకాల సన్న బియ్యానికి మార్కెట్‌లో ఆదరణ లభించడం లేదని, కొన్నిరకాల ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్నప్పుడు నూకలు ఎక్కువగా వస్తున్నాయని పౌర సరఫరాల శాఖ అధికారులు మంత్రులకు వివరించారు. డిమాండ్ లేని రకాల సాగును క్రమంగా తగ్గించి, ఎగుమతులకు ఉపయోగపడే నిర్దిష్ట రకాలనే ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డారు. అయితే ఇది క్షేత్రస్థాయిలో రైతులకు చేరాలి. వారికి సక్రమంగా విత్తనాలు సరఫరాచేసి, అవే పంటలు పండించేలా ప్రోత్సహించేందుకు నడుం బిగించాలి. అప్పుడే సత్ఫలితాలు సాధించగలం.

## చిన్న కాంట్రాక్టర్లకు 'ప్రజా ప్రభుత్వం' అండ

మొదటిపేజీ తరువాయి..
నిరంతరాయంగా బిల్లులను చెల్లిస్తోందని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వారికి గుర్తుచేశారు. పెండింగ్ బకాయిల క్లియరెన్స్ కోసం ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తోందని ఆయన వివరించారు. రాష్ట్రంలో చిన్న కాంట్రాక్టర్లకు దశలవారీగా పెండింగ్ బిల్లులన్నింటినీ పూర్తిగా చెల్లించి చిన్న కాంట్రాక్టర్లను ఆదుకుంటామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు.

అంతకుముందు మధ్యాహ్నం కాంట్రాక్టర్ల ప్రతినిధులు రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో చర్చలు జరిపారు. అనంతరం ప్రజాభవన్‌కు చేరుకుని, మంత్రి కోమటిరెడ్డితో జరిగిన చర్చల సారాంశాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వివరించారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన సానుకూల హామీతో తాము ఎంతో సంతృప్తి చెందామని, ఈ నెల 18న చేపట్టదలచిన 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని వాయిదా వేసుకుంటున్నట్లు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర చైర్మన్ రవీందర్ రెడ్డి ప్రకటించారు. తమ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా అండగా నిలిచిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు అసోసియేషన్ తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు వి. సత్యమూర్తి, మాజీ జాతీయ అధ్యక్షులు ఎస్.ఎన్. రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు డి.వి.ఎన్. రెడ్డి, సుగుణాకర్ రావు, భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ప్రభాకర్, శ్యామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ హయాంలో స్కీంలు.. కాంగ్రెస్‌లో స్కామ్‌లు



మొదటిపేజీ తరువాయి..
సభ్యత్వ నమోదు తో పాటు సర్ పై విస్తృత స్థాయి సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన హరీష్ రావుకు అల్గునూర్ లో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పని కేసీఆర్ ప్రభుత్వంలో రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ లాంటి స్కీంలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తే సివిల్ సప్లైలో, సింగరేణిలో, హామ్ రోడ్లలో, పిల్లలకు అన్నం పెట్టే గుడ్లలో, బట్టలలో స్కాంలు రేవంత్ సర్కాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఉపాధి కూలీలకు రూ.12వేలు ఇవ్వడం లేదని, మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న రేవంత్ కుటుంబం కోటీశ్వరులు అవుతున్నారని విమర్శించారు. జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ సంక్షేమ మంత్రులకు తెలియకుండా స్కాంలు జరుగుతున్నాయని, జిల్లా పరువు పోతుందని, రూ.2వేల కోట్ల స్కాం జరిగినా వారికి తెలియలేదని, ఇందులో ఎనుమల వారిదే రాజ్యం నడుస్తోందన్నారు. పతకాల అమలుకు ఖజానా లేదంటున్న రేవంత్ ఫుట్ బాల్ ఆటకి, అందాల పోటీలకు, వాస్తు పేరుతో సచివాలయ పనులకు, పలుచోట్ల క్యాంపు ఆఫీసులకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నాడని, ఆయనకు రైతులు, మహిళల పట్ల, పేదల పట్ల మనస్సు లేదని విమర్శించారు. మన సొమ్మును ఇతర రాష్ట్రాల్లో ప్రకటనలకు, ఎన్నికలకు, ఢిల్లీకి పంపిస్తున్నాడని ఆరోపించారు. కమిషన్లు రావని పేదల పథకాలు అమలు చేయడం లేదని, కమిషన్లు వచ్చే పనులను రేవంత్ చేపడుతున్నాడని విమర్శించారు. ఓట్లు పెట్టి దేవుణ్ణి మోసం చేసిన ఎగువేతల రేవంత్ రెడ్డి విద్యార్థులను, నిరుద్యోగులను, రైతులను. మోసం చేస్తున్నాడని అన్నారు. రైతు భీమా ప్రీమియం గడువు పూర్తయి నాలుగు నెలలు అయిందని, రైతులు చనిపోతే ఆ కుటుంభాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. డిస్కం పేరుతో రైతులకు విద్యుత్తు కోతను తీసుకురానున్నారని ఆరోపించారు. రిజర్వాయర్లు, మెయిన్ కెనాల్స్ పూర్తి చేసి వేల ఎకరాలకు నీరిచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వముదేనని, పిల్ల కాలువలు పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. అడుగడుగునా రైతులను వేధిస్తున కాంగ్రెస్ కి ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి వేధిస్తున్న కాంగ్రెస్ ఓటమి అంచున ఉందన్నారు. వడ్లుకొనే తెలివిలేని రేవంత్ బీఆర్ఎస్ ని మొలకెత్తనివ్వనని అంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ పరిస్థితి ఆయనకు అర్థమైందని, ఆయన పని అయిపోయినందునే అధికారులు ఆయన మాట వినడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ బాగుండాలంటే బీఆర్ఎస్ మళ్లీ గెలిచి కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు మనస్ఫూర్తిగా ఉద్యమం చేసినారని, 2001లో అన్నీ జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను గెలుపొందిన నియోజకవర్గములో కరుడుగట్టిన కార్యకర్తలున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదకొండు గంటలకు తగ్గిందని, రైతు డిస్కంను ప్రవేశపెట్టి ఆరు ఏడు గంటలకే కుదించనున్నారని తెలిపారు. రైతు డిస్కం పేరిట సోలార్, విండ్ పవర్ ఇచ్చేలా చూస్తున్నారని, రాత్రి పూట కరెంటు ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. రైతుల ఉసురు తీసేందుకు రైతు డిస్కంలను తీసుకురానున్నారని ఆరోపించారు. ఇలాంటి రేవంత్ కి రైతులు ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రైతులు సైతం కేసీఆర్ ని గుర్తు చేస్తున్నారని, రేవంత్ కి ఓటు వేసేందుకు సిద్దంగా లేరని అన్నారు. రీఎంబర్స్ మెంట్ ని నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలల్లో సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీష్ రావు ఆరోపించారు. బలహీన వర్గాల పిల్లలంటే రేవంత్ కి ఇష్టం లేదన్నారు. ఇప్పటి వరకు సీఎం, మంత్రులు రీ ఎంబర్స్ మెంట్ విషయం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉన్నత విద్యకు 30లక్షల మంది విద్యార్థులు దూరమై ఒక తరం వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇస్తున్న రేవంత్ సర్కారు పేద విద్యార్థులకు ఇవ్వడానికి మనస్సు రావడం లేదని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పిన రేవంత్ కేవలం 16వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని, నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, 23 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందించినట్లు తెలిపారు. ప్రాజెక్టులు, ప్రధాన కాలువలు పూర్తి చేసినట్లు, పిల్ల కాలువలు అక్కడక్కడా పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. ప్రతీ 20 ఏళ్లకోసారి ఓటరు జాబితా సవరణ (సర్) ని ఎన్నికల కమిషన్ చేపడుతుందని, దీనిపై బీఆర్ఎస్ కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. విచారణ సమయంలో అధికారుల వెంట బీఆర్ఎస్ బూత్ ఇంచార్జీలు ఉండాలని సూచించారు. రివిజన్ సమయంలో ఇతర పార్టీల వారి పేర్లను తొలగించే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా గమనించాలని తెలిపారు. ఈ సమావేశమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణా రావు, ఇంచార్జీ రవీంధర్ రావు, కార్పోరేటర్ కాల్వ మల్లేశం, నాయకులు రవీందర్ సింగ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, చల్ల హరిశంకర్, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, రావుల రమేష్, సిద్దం వేణు, శేఖర్ గౌడ్, స్వామిరెడ్డి, ఏకానందం, నాయిని వెంకట రెడ్డి, రవీంధర్ రెడ్డి, వెంకన్న, మహిపాల్, రెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధిపై ఎవరి పాఠాలు అవసరం లేదు




మొదటిపేజీ తరువాయి..
చేసింది. అనాలోచితంగా, దుందుడుకు ధోరణిలో సీఎం మాట్లాడటం సమంజసం కాదు. నాతో పాటు ప్రధాని మోదీ, కేంద్రానికి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరం లేదు. మేం రేవంత్‌రెడ్డికి కాదు.. తెలంగాణ ప్రజలకు జవాబుదారీ. రాష్ట్ర అభివృద్ధి కోసం 12 ఏళ్లుగా పనిచేశాం.. ఇప్పుడూ పనిచేస్తాం. ఇచ్చిన హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నాం. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మాకెవరూ పాఠాలు చెప్పనక్కర్లేదన్నారు. తెలంగాణ బిడ్డగా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేశాను. ఢిల్లీకి వచ్చి రెండుసార్లు ధర్నా చేశాం. బిల్లు ఆమోదం పొందిన తర్వాతే ఏపీ భవన్‌లో ఆమరణ దీక్ష విరమించా. రైల్వేస్టేషన్ల అభివృద్ధి కోసం నాడు కేసీఆర్, నేడు రేవంత్‌రెడ్డికి లేఖలు రాశా. రేవంత్ కోరితే కాకుండా.. కేంద్ర ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుని రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు చేపట్టింది.

ఎంఎంటీఎస్ ఫేజ్-2కు నాడు కేసీఆర్ సహకరించలేదు. అయినప్పటికీ ప్రధాని చేతులమీదుగా ప్రారంభించాం. తెలంగాణకు రాదనుకున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీని సాధించాం. రాష్ట్రాల్లో ఏ పార్టీకి చెందిన ప్రభుత్వాలు ఉన్నా అందరికీ కేంద్రం సహకారం అందిస్తోంది. మోదీ ఇస్తుంటే కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారనడం దిగజారుడు రాజకీయాలని మండిపడ్డారు. 50 ఏళ్లు వడ్డీ లేకుండా రాష్ట్రానికి ఇటీవల సాస్కీ రుణాలను కేంద్రం మంజూరు చేసింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు ఏడీబీ రుణానికి కేంద్రం ఎన్వోసీ ఇచ్చింది. ఎన్‌సీడీసీ ద్వారా పదేళ్లుగా తెలంగాణకు రూ.లక్ష కోట్లు మంజూరు చేశాం. ధాన్యం కొనుగోళ్లకు రూ.37వేల కోట్లు మంజూరు చేసి.. ఇప్పటికే రూ.34వేల కోట్లు అందించాం అని కిషన్‌రెడ్డి వివరించారు.తెలంగాణ అభివృద్ధిపై తమకు చిత్తశుద్ధి ఉందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మెట్రో అంశంలో బీజేపీపై బురదజల్లుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. మెట్రో రైలు ప్రాజెక్ట్ ఆపాలని తానేందుకు చెబుతానంటూ ఈ సందర్భంగా అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణలో కేంద్రం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. ఒక లక్షా 75 వేల కోట్ల రూపాయలతో రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధి మా బాధ్యత' అని కిషన్ రెడ్డి పునరుద్ఘాటించారు. తనపై సీఎం రేవంత్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ అనాలోచితంగా మాట్లాడుతున్నారన్న ఆయన.. తమకు రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ ఏమీ అవసరం లేదన్నారు. అభివృద్ధి అంశంలో తమకు పాఠాలు నేర్పాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ నేతలకు సూచించారు.

# పారదర్శకంగా యూరియా పంపిణీ

మొదటిపేజీ తరువాయి..
రైతుల సూచనలతో ఫర్టిలైజర్ యాప్‌లో నిరంతర మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులకు టోల్ ఫ్రీ ద్వారా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పించామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ టోల్ ఫ్రీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ యాప్ వినియోగంలో నిజామాబాద్ జిల్లా రైతులు రాష్ట్రంలో ముందంజలో ఉన్నారని ప్రశంసించారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్, అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకే ఈ డిజిటల్ విధానం అమల్లోకి తీసుకొచ్చినట్లు వివరించారు. నిజమైన రైతులకు మాత్రమే ఎరువులు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం ఉన్నా యూరియా కొరత రానివ్వమని రైతులకు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల భరోసా కల్పించారు. పెద్ద రైతులు ఆందోళన చెంద వద్దని.. అందరికీ సమానంగా ఎరువుల పంపిణీ చేస్తామన్నారు.

అధిక యూరియా వినియోగం భూసారానికి హానికరం అని రైతులను ఆయన హెచ్చరించారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది తక్కువ వర్షాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రైతులకు స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలంటూ రైతులకు మంత్రి తుమ్మల సూచించారు. అధిక నీటి అవసరం ఉన్న వరికి బదులు ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల వైపు వెళ్లాలని రైతులకు స్పష్టం చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో రైతాంగానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా కల్పించారు.

## ఒప్పందంపై అనుమానాలు చక్కర్లు

మొదటిపేజీ తరువాయి..
ఉన్నది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదటి రోజు నుంచి స్పష్టంగా ఉన్నారని, ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండబోదని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఓ వీడియో సందేశంలో పేర్కొన్నారు. అణ్వాయుధ సేకరణ కోసం ఇరాన్‌కు అనుమతి ఇవ్వబోమని ఇజ్రాయల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూ కూడా స్పష్టం చేశారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండవద్దు అని దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నానని, దీన్ని జీవిత మిషన్‌గా భావించానని అన్నారు. డీల్ కుదిరినా, కుదరకపోయినా, ఇరాన్ వద్ద న్యూక్లియర్ వెపన్ ఉండబోదన్నారు. ఇజ్రాయెల్ ప్రధానిగా తాను ఉన్నంత కాలం ఇలా జరగబోదన్నారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందంతో పశ్చిమాసియాలో సంక్షోభానికి తెరపడింది. అయితే, ఈ ఒప్పందం ట్రంప్ యంత్రాంగంలో విభేదాలను బయటపెట్టింది. అణ్వాయుధాలు విడిచిపెట్టాలన్న నిర్ణయానికి ఇరాన్ కట్టుబడి ఉంటుందా అనే విషయంపై కొందరు సీనియర్ అధికారులు అనుమానాలు వ్యక్తంచేసినట్లు అమెరికా మీడియాలో కథనాలు వస్తున్నాయి.

# హర్మ్యూజ్ ఇక టోల్ ఫ్రీ ఏరియా

మొదటిపేజీ తరువాయి..
తొలి దశ విజయవంతంగా పూర్తైందని.. రెండో దశ చర్చలు మరింత వేగంగా పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరాన్ ఒప్పందానికి సంబంధించిన పూర్తి పాఠ్యాన్ని అధికారిక కార్యక్రమంలో విడుదల చేస్తానని వెల్లడించారు. అమెరికా-ఇరాన్ మధ్య ఇటీవల కుదిరిన శాంతి ఒప్పందం ప్రపంచ రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి పునఃప్రారంభం ప్రపంచ ఇంధన మార్కెట్లకు ఊరటనివ్వనుంది. ఇదిలా ఉండగా.. ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ కీలక ప్రకటన చేసింది. అమెరికాతో ఒప్పందం అనంతరం ఇరాన్‌కు చెందిన చమురు ట్యాంకర్లు, ఇతర వాణిజ్య నౌకలు మళ్లీ సముద్ర మార్గంలో ప్రయాణాలు ప్రారంభించాయని వెల్లడించింది. అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధనం సడలింపుకు ఇది సంకేతమని పేర్కొంది. ప్రస్తుతం మూడు ఇరానియన్ చమురు ట్యాంకర్లు ఉత్తర హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తుండగా.. మరో రెండు నౌకలు అవసరమైన సరుకులు, పశువుల మేతతో దక్షిణ ఇరాన్ నౌకాశ్రయాల వైపు వెళ్తున్నాయని ఇరాన్ మీడియా తెలిపింది. ఏప్రిల్ 13 నుంచి అమల్లో ఉన్న అమెరికా నౌకాదళ ఆంక్షల నేపథ్యంలో ఇరాన్ నౌకల రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అయితే తాజా ఒప్పందంతో ఆ దిగ్బంధనాన్ని ఎత్తివేసే ప్రక్రియ అమలులోకి వచ్చిందని ఇరాన్ వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిణామం ప్రపంచ చమురు సరఫరా వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

జీ7 సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కలుసుకున్నారు. దాదాపు 16 నెలల తర్వాత ప్రత్యక్షంగా కలుసుకున్న వీరిద్దరూ ఆత్మీయంగా పలకరించుకోవడం అంతర్జాతీయ వేదికపై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జీ7 సదస్సు ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ, ట్రంప్ ఒకరితో ఒకరు కరచాలనం చేసుకుని కాసేపు మాట్లాడుకున్నారు. గతేడాది ఫిబ్రవరి తర్వాత వీరిద్దరూ కలుసుకోవడం ఇదే మొదటిసారి. సదస్సులో వీరిద్దరూ పక్కపక్కనే కూర్చున్నారు.

బుధవారం ఈ ఇరువురు నేతలు సమావేశం కాబోతున్నారు. భారత్-అమెరికా సంబంధాలు, ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, భద్రతా అంశాలు, ప్రాంతీయ పరిణామాలపై ఇద్దరు నేతలు చర్చించబోతున్నట్టు సమాచారం.జీ7 సదస్సుకు హాజరైన మోదీ ప్రపంచ నాయకులతో వరుసగా సమావేశాలు నిర్వహించనున్నారు.

## నీట్ రీ ఎగ్జామ్‌తో అప్రమత్తం


మొదటిపేజీ తరువాయి..
జూన్ 22 వరకు భారతదేశంలో టెలిగ్రామ్ యాప్ యాక్సెస్‌పై నియంత్రణ ఉండనుంది. ఈనెల 21న దేశవ్యాప్తంగా నీట్ 2026 రీ-ఎగ్జామ్ నిర్వహించనున్న నేపథ్యంలో, పరీక్ష భద్రతను దృష్టిలో ఉంచుకుని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సిఫార్సు మేరకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.అలాగే, టెలిగ్రామ్‌లో ఈనెల 30 వరకు మెసేజ్ ఎడిటింగ్ ఫీచర్‌ను పూర్తిగా నిలిపివేయాలని ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. పరీక్ష పూర్తయిన తర్వాత పాత టైమ్‌స్టాంప్‌లతో నకిలీ 'పేపర్ లీక్' ఆధారాలు సృష్టిస్తున్న ముఠాలను అడ్డుకోవడానికే మెసేజ్ ఎడిటింగ్ ఫీచర్‌పై నిషేధం విధించినట్లు తెలుస్తోంది. పేపర్ లీక్ పేరుతో విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న నకిలీ టెలిగ్రామ్ ఛానళ్లపై ఇప్పటికే సైబర్ క్రైమ్ విభాగాలు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్‌లో 8 టెలిగ్రామ్ ఛానళ్లను నడుపుతూ రూ.1.5 కోట్ల మోసాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠాను సైబర్ క్రైమ్ బ్రాంచ్ అరెస్ట్ చేసింది. జూన్ 21న జరగనున్న రీ-ఎగ్జామ్‌కు ముందు ప్రశ్నాపత్రం లీక్ అయ్యిందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలపై ఎన్‌టిఎ స్పందించింది. అవన్నీ తప్పుడు ప్రచారాలేనని స్పష్టం చేస్తూ, విద్యార్థులు అధికారిక సమాచారం కోసం వెబ్‌సైట్ ను మాత్రమే అనుసరించాలని సూచించింది. ఎవరైనా మోసాలకు పాల్పడితే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కి ఫిర్యాదు చేయాలని కేంద్ర ప్రభుత్వం కోరింది.

## ఆర్థిక సంక్షోభంలో కూరుకున్న తమిళనాడు

మొదటిపేజీ తరువాయి..
చేరిందని తెలిపింది. ప్రత్యక్ష రుణభారం దాదాపు రూ.10 లక్షల కోట్లుగా పేర్కొంది. ఎంకే స్టాలిన్ సారథ్యంలోని గత డీఎంకే ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్ర రుణ భారం దాదాపు రెట్టింపయిందని, రాష్ట్రంలో పుట్టే ప్రతి చిన్నారిపై రూ.1.28 లక్షల అప్పుభారం పడుతోందని ఆ నివేదిక పేర్కొంది. రాష్ట్ర ఆర్థిక లోటు 78,324 కోట్లుగా నమోదైనట్టు తెలిపింది. ప్రభుత్వానికి వచ్చే ప్రతి రూపాయిలో 22.8 పైసలు అప్పులపై వడ్డీ చెల్లింపులకే పోతోందని శ్వేతపత్రం తెలిపింది. జీఎస్‌టీ ఆదాయ వృద్ధి కేవలం 5.45 శాతంగా ఉందని, ఆదాయానికి, అప్పులకు పొంతనే ఉండటం లేదని పేర్కొంది.

## రాజకీయాలకు అతీతంగా ఉద్యమకారుల గుర్తింపు

మొదటిపేజీ తరువాయి..
కమిటీ స్పష్టం చేసింది. మంగళవారం తెలంగాణ అమరవీరుల స్మారక అమరజ్యోతిని ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సందర్శించింది. ఈ కమిటీ చైర్మన్ కె. కేశవరావు నేతృత్వంలో ఈ అమరజ్యోతి వేదికగా సమావేశమైంది. జూన్ 23వ తేదీ నుంచి ఉద్యమకారుల గుర్తింపుపై దశలవారీగా సంప్రదింపులు జరుపుతామని కమిటీ వెల్లడించింది. అందుకోసం విద్యార్థి జేఏసీ, కళాకారులు, రచయితలతో



సమావేశాలు నిర్వహిస్తామని తెలిపింది. అలాగే ప్రజా సంఘాలు, అడ్వకేట్లు, డాక్టర్ల అభిప్రాయాలను కూడా తీసుకుంటామని కమిటీ పేర్కొంది. 2001-2014 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారితో చర్చలు జరుపుతామని వివరించింది. ఈ ఉద్యమకారుల గుర్తింపుపై విస్తృత స్థాయిలో సూచనల సేకరిస్తామంది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో అభిప్రాయాల స్వీకరణ జరపనున్నట్లు పేర్కొంది. ఉద్యమకారుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా కమిటీ ప్రకటించింది. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టనున్నట్లు తెలిపింది. తెలంగాణ ఉద్యమ చరిత్రకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని వివరించింది. ఈ కమిటీ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ కోదండరాం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఈగిల్ ఫోర్స్ దాడులు

మొదటిపేజీ తరువాయి..
ఏకకాలంలో దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా 19 మందిని ఈగల్ ఫోర్స్ అదుపులోకి తీసుకుంది. వారికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. 14 మందికి గంజాయి పాజిటివ్, మరో వ్యక్తికి గంజాయితోపాటు డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. పట్టుబడిన వారందరూ డ్రగ్స్ వినియోగించినట్లు విచారణలో అంగీకరించారని ఈగల్ ఫోర్స్ వెల్లడించింది. వీరందరిని డీ అడిక్షన్ సెంటర్లకు తరలించామని పేర్కొంది. వీరి తల్లిదండ్రులకు సమాచారం అందించామని తెలిపింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లతో పాటు మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఈగల్ ఫోర్స్ ఈ దాడులు చేసింది. ఈగల్ పోర్స్15 బృందాలను ఏర్పాటు చేసి వారి సమన్వయంతో ఈ ఆపరేషన్ నిర్వహించారు. విచారణలో గంజాయి, డ్రగ్స్ తీసుకున్న వారి నుంచి ఈగల్ ఫోర్స్ పలు కీలక విషయాలు రాబట్టింది. గోవాలోని వగటోర్ బీచ్ ప్రాంతాన్ని ఒక ముఠా కేంద్రంగా తీసుకుని కొకైన్, ఎండీఎంఏ, ఎల్ఎస్‌డీ, హ్యాష్ ఆయిల్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించింది. వాటిని బెంగళూరు, గోవా నుంచి హైదరాబాద్‌కు రవాణా చేస్తున్నట్లు కనుక్కొంది. సినీ పరిశ్రమలోని పలువురికి వీటిని విక్రయించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. సాంకేతిక విశ్లేషణ ద్వారా మొత్తం 44 మంది వినియోగదారులను ఈగల్ ఫోర్స్ గుర్తించింది. డ్రగ్స్ వినియోగదారులు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకతోపాటు గోవాలో ఉన్నట్లు విచారణలో బహిర్గతమైందని ఈగల్ టీం తెలిపింది. డ్రగ్స్ కొనుగోలు కోసం వినియోగదారులు చక్రపాణి, హర్షిత్ రెడ్డిల ఖాతాలకు రూ.3.13 లక్షలకుపైగా నగదు బదిలీ అయినట్లు గుర్తించింది. 2019లో వీరిద్దరు ఎన్‌డీపీఎస్ కేసులో అరెస్టయినట్లు ఈగల్ టీం వెల్లడించింది.

## నర్సింగ్ మంగమ్మ మృతి ,బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

- మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్ మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరంరెడ్డి శశీబిరెడ్డి



**గరిడేపల్లి సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నర్సింగ్ మంగమ్మ మృతి గ్రామానికి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ అన్నారు మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరం రెడ్డి శశీబిరెడ్డి తో కలిసి వారి ప్రార్ధన దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు నర్సింగ్ మంగమ్మ గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న నందున బ్లడ్ క్యాన్సర్ తో మృతి చెందడం జరిగిందని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వారి కుమారులు నర్సింగ్ రామకృష్ణ నర్సింగ్ బాలకృష్ణ నర్సింగ్ విజయ్ గార కుంట తండా గ్రామ సామాజిక సేవాకర్త నరేందర్ నాయక్ మరియుగ్రామ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## మొదటి రోజు టెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ - జిల్లా కలెక్టర్ అంకిత్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 16,** జిల్లాలో మంగళవారం నిర్వహించిన టీజీ టెట్ జూన్--2026 మొదటి రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటన లో తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా యంత్రాంగం ముందస్తుగా చేపట్టిన ఏర్పాట్లతో పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా జరిగాయని తెలిపారు .

జిల్లాలోని అను బోస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరీక్షా కేంద్రంలో రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించారు. మొదటి సెషన్( ఎఫ్/ఎన్) లో మొత్తం 145 మంది అభ్యర్థులు కేటాయించగా, 127 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా, 18 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష నిర్ణీత సమయానికి ప్రారంభమై ప్రశాంతంగా కొనసాగింది.

రెండవ సెషన్( ఏ/ఎన్) లో కూడా 145 మంది అభ్యర్థులు కేటాయించగా, 123 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 22 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఈ సెషన్ కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించబడింది.

పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయడంతో పాటు భద్రతా చర్యలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలను కేంద్రంలో అందుబాటులో ఉంచారు. జిల్లా యంత్రాంగం పర్యవేక్షణలో పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి అని తెలిపారు.

## ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్ అంకిత్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 16,** రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను ముందస్తుగా బుక్ చేసుకునే సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ను జిల్లా కలెక్టర్ అంకిత్ రేపు ప్రారంభించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఒక ప్రకటన లో తెలిపారు.

ఈ యాప్ ద్వారా రైతులు తమ మొబైల్ ఫోన్‌లోనే యూరియా అవసరాన్ని నమోదు చేసి ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని, బుకింగ్ అనంతరం జారీ అయ్యే బుకింగ్ ఐడీ ఆధారంగా సమీప ఎరువుల విక్రయ కేంద్రంలో యూరియాను పొందవచ్చని తెలిపారు.

ఎరువుల పంపిణీలో పారదర్శకత పెంపొందించడం తో పాటు రైతులకు సకాలంలో యూరియా అందించడమే ఈ యాప్ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు కోరారు.

## సీసీటీఎన్ఎస్ 2.0 అమలు కేసుల వివరాలు సకాలంలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి.

- వర్షాకాలం ప్రారంభ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగిన రక్షణ పరమైన చర్యలు చేపట్టాలి.
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 16,** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ సీసీటీఎన్ఎస్ 2.0 పరిధిలో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు నిర్దేశిత కాల పరిమితిలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, ప్రతి పోలీసు అధికారి సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులను సకాలంలో పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వర్షాకాలం ప్రారంభ నేపద్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా స్కూల్ బస్సుల ఫిట్నెస్ లను నిశితంగా పరిశీలించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ నివాస ప్రాంతాల్లో వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ,కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్ జిల్లాలోని సిఐలు,ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో హాజరు శాతం పెంచాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూన్ 16,** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదలకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.

మంగళవారం ఆళ్ళపల్లి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఆళ్ళపల్లి మండల ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం వివరాలను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ప్రీ-ప్రైమరీ విభాగం, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, చిన్నారులకు అందిస్తున్న బోధన విధానం, విద్యా కార్యకలాపాలపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు తల్లి దండ్రులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలు, నాణ్యమైన విద్యపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అందించేందుకు సిద్ధంగా ఉంచిన భోజనం, పాలు, బాలామృతం తదితర పోషకాహార పదార్థాలను పరిశీలించారు. కేంద్రంలో కేవలం ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండటాన్ని గమనించిన కలెక్టర్, హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం పెద్ద వెంకటాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. గొత్తికోయలు నివసించే ఈ మారుమూల గిరిజన ప్రాంతంలో బడిఈడు పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, పిల్లల సంఖ్య, వారికి అందిస్తున్న సేవలు, పోషకాహార సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో తక్కువ మంది పిల్లలు ఉన్నప్పటికీ అధిక మొత్తంలో నిల్వలు ఉండటాన్ని గమనించి, అవసరానికి మించి ఉన్న సరుకులను సమీప అంగన్‌వాడీ కేంద్రాలకు తరలించాలని సూచించారు. అలాగే కేంద్రాల్లో పిల్లల చేరికలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

పరిశీలన సందర్భంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, అంగన్‌వాడీ కేంద్ర భవనానికి పెయింటింగ్ వేయించి పరిశుభ్రంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా, పోషకాహార సేవలు అందేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో భాగంగా ఆళ్ళపల్లి నుండి పెద్ద వెంకటాపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు కుంగిపోయి ఉండటాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ గమనించారు. వెంటనే వాహనం దిగి కల్వర్టును పరిశీలించిన కలెక్టర్, వర్షాకాలంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అత్యవసరంగా మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆర్ అండ్ బీ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేసి రాకపోకలు సాఫీగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆళ్లపల్లి తాసిల్దారు ఉషారాణి, ఎంఈఓ శాంతారావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, పెన్నుల పంపిణీ

గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మోతిలాల్ నాయక్



**కోదాడ సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండలంలోని ఎర్రవరం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఎరుపు మరియు నీలం రంగు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ గుగులోతు మోతిలాల్ విద్యార్థులకు పుస్తకాలు అందజేసి, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వీరాచారి, జోజిరెడ్డి, బాలాజీ, పద్మ, ఆండాలమ్మ, నాగేంద్రమ్మ, అనీత పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించేందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత విద్య అవకాశలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు.

## యూరియా యాప్ ను వెంటనే తొలగించి రైతులకు నేరుగా యురియాను సరఫరా చేయాలి



తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్

**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నేతృత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ముగాస్తు రైతులను మోసం చేస్తోందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని,అలాగే యూరియా యాప్ ను తీసివేసి రైతులకు నేరుగా యూరియా ను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గరిడేపల్లి మండల తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తహసిల్దార్ స్రవంతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వకపోగా, ఎరువుల ధరలను తమకు ఇష్టం వచ్చిన రీతిగా ప్రతి సంవత్సరం పెంచుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తోందని, రైతులు గత్యంతరం లేని పరిస్థితుల్లో తాము నష్టపోతు వ్యవసాయం చేస్తున్నారని ఆయన అన్నారు.

పెట్టుబడిదారులకు అంబానీ ఆదానీ ల లాంటి బిల్లియనీర్లకు వేల కోట్ల రూపాయల సబ్సిడీలను ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై ఇస్తున్న ఏరువుల ధరను ప్రతి సంవత్సరం కొంత సబ్సిడీ ఎత్తివేస్తూ,ధరలను పెంచడం ఏమాత్రం బావ్యంకాదని ఆయన అన్నారు.గతంలో యురియా కావాల్సి వచ్చినప్పుడు రైతులు ఎరువుల షాపుల వద్దకు వెళ్లి తెచ్చుకుని తమ పంట పొలాలకు వేసుకునే వారిని నేడు ఆ పరిస్థితి లేదని యాప్ లను ప్రవేశపెట్టి యాప్ ల ద్వారా యూరియాను సరఫరా చేయటం వలన రైతులకు ఆ టెక్నాలజీ తెలియక యూరియా తెచ్చుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే యూరియా యాప్ ను తీసేసి గతంలో మాదిరిగా యురియాను రైతులకు నేరుగా ఇవ్వాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,త్రిపురం సుధాకర్ రెడ్డి, యడ్ల అంజిరెడ్డి, ప్రతాని సైదులు,హుసేన్, రాచమళ్ళ వెంకన్న,జొన్నగడ్డ తిరపయ్య, ఈద ఆంజనేయులు,ఈద పవన్ తోకల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ నిర్మాణలు పట్టించుకొని మండల అధికారులు






- ఐటీడీఏ అధికారులు చర్యలు తీసుకోవాలి
- అక్రమ సెల్లార్ జి ప్లస్ త్రీ నిర్మాణాలు తెలిసి కూడా ఎందుకు మౌనం ?
- జిల్లా కలెక్టర్ ఈ అక్రమ నిర్మాణాలపై దృష్టి పెడితే గాని అధికారులు పనిచేసే పరిస్థితి కనిపించడం లేదు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 16,** చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గత కొన్ని రోజులుగా అక్రమ సెల్లార్ నిర్మాణాలు జి ప్లస్ త్రీ నిర్మాణాలు జరుగుతున్న మండల అధికారుల మౌనం వెనుక అంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి చుంచుపల్లి మండలంలో నెలకొన్నది. గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతున్న ఐటీడీఏ అధికారులు స్పందించరా ? అధికారులు రాజకీయ నాయకుల మాటలకు లోబడి వారు చేసే వృత్తిని మర్చిపోయిన పరిస్థితి చుంచుపల్లి మండలంలో ఏర్పడ్డది. అక్రమమని తెలిసినప్పటికీ అధికారులు అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయలేకపోతున్నారు. దీనికంతటికి రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని తెలుస్తుంది. వర్షాలు వచ్చి రోడ్లన్నీ జలమయమై మునిగిపోతే పరిస్థితి ఏమిటి? రాజకీయ నాయకులు కాపాడుతారా ప్రజల ప్రాణాలతో చెలగాటాలెదుకు అనీ నిలదీస్తున్న ప్రజలు. గిరిజన చట్టాలను అధికారుల అండదండల తోటే తుంగలో తొక్కుతున్నారని గిరిజన నాయకులు వాపోతున్నారు. ఐటిడిఏ అధికారులు స్పందించి గిరిజనుల చట్టాలని కాపాడాలని అక్రమ సెల్లార్ నిర్మాణాలు జి ప్లస్ త్రీ నిర్మాణాలను నిలుపుదల చేయాలని గత ఐదు సంవత్సరాలుగా అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై ఒక కమిటీని వేసి అక్రమ నిర్మాణాలకు అండగా నిలిచిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గిరిజన చట్టాలను కాపాడాలని కోరుతున్న ప్రజలు. రేపు రాబోయే వర్షాలకు విద్యానగర్ పంచాయతీ ఈ అక్రమ కట్టడాలతో వర్షం నీరు వెళ్లడానికి దారి లేక మునిగిపోయే పరిస్థితి కచ్చితంగా వస్తుందని దానికి పూర్తి బాధ్యత మండల పంచాయతీ అధికారులే బాధ్యత వహించవలసి వస్తుందని చుంచుపల్లి మండలం ప్రజలు విద్యానగర్ ప్రజలందరూ గమనిస్తున్నారని పలువురు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా పలు రాజకీయ నాయకులు ప్రజా సంఘాలు ఈ అక్రమ నిర్మాణాలను ఖండించాలని విద్యానగర్ పంచాయతీ మునిగిపోకుండా చూడాలని కోరుతున్న ప్రజలు.

## ట్రాక్టర్ ను ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి,



**జూన్ 16 (సి కే న్యూస్) చేగుంట** :రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన, చేగుంట మండల్ పులిమామిడి గ్రామానికి చెందిన.గజ్వేల్ అరవింద్ (20), ప్రైవేట్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. రోజువారీ మాదిరిగానే సోమవారం నాడు విధులకు వెళ్లిన అరవింద్, రాత్రి 10:30 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపైఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో ఇబ్రహీంపూర్ వడ్డెర కాలనీ సమీపంలో,రోడ్డుపై ఎలాంటి హెచ్చరిక సూచికలు (ఇండికేటర్లు) ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా నిలిపి ఉంచిన ట్రాక్టర్ ను గమనించలేక వెనుక నుంచి ఢీ కొనడంతో ఈ ప్రమాదంలో అరవింద్ ముఖానికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు,తల్లి గజ్వేల్ రేణుక ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మద్దె నాగేశ్వరరావు మృతికొండయ్య గూడెం గ్రామానికి తీరని లోటు

నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు



**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు.** మండల పరిధిలో ఉన్నకొండయ్య గూడెం గ్రామ మాజీ ఉపసర్పంచ్ మద్దె భాస్కర్ తండ్రి మాదేనాగేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళు లర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన హుజూర్నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు

ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గుగూలోతు కృష్ణ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి మాజీ పిఎసిఎస్ చైర్మన్ వీరశీరెడ్డి శంభిరెడ్డి మండల సోషల్ మీడియా కన్వీనర్ వట్టే యల్లయ్య యాదవ్ మండల మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు అత్తి మధు కందులవెంకట్ రెడ్డి ఉపేందర్ రెడ్డి కర్ణంసైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలి



మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి

**హుజూర్నగర్ సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** నియోజకవర్గలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి అన్నారు ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సూర్యపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి మరియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హుజూర్నగర్ నియోజకవర్గ ఓటర్ల ఇంచార్జ్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి పాల్గొంటున్నారు కావున నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల ముఖ్య నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## తెరపైనే కాదు.. రియల్ లైఫ్ లో 'రియల్ హీరో'..!

- లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి బదిలీ..
- ఉన్నతాధికారుల ప్రశంసలు, ప్రజా హృదయాలలో చెరగని ముద్ర.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 16,** సినిమా తెరపై రంగుల ప్రపంచంలో హీరోలను చూసి ఈలలు వేస్తాం, చప్పట్లు కొడతాం. కానీ, నిజ జీవితంలో ఖాకీ యూనిఫాం వేసుకుని, అంకితభావం తో విధి నిర్వహణ చేస్తూ, ఉన్నతాధికారుల చేత 'శభాష్' అనిపించుకునే రియల్ హీరోలు కొందరే ఉంటారు. అలాంటి వారిలో ఒకరిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) రమణారెడ్డి నిలిచారు.

తనదైన ప్రత్యేక శైలితో విధులు నిర్వహిస్తూ, అటు శాఖలోనూ, ఇటు ప్రజల్లోనూ చెరగని ముద్ర వేసుకున్న ఆయన.. తాజాగా స్పెషల్ బ్రాంచ్ (ఎస్ బి ) కి బదిలీ అయ్యారు. 2024 ఫిబ్రవరి 15న లక్ష్మీదేవిపల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రమణారెడ్డి, నేటితో (2026 జూన్ 16) ఇక్కడ తన విజయవంతమైన పదవీకాలాన్ని ముగించుకున్నారు.

**ఉన్నతాధికారుల దార్శనికతకు తగ్గట్టుగా.. 'సింగం' స్టైల్ డ్యూటీ!**

లక్ష్మీదేవిపల్లి మండలంలో రమణారెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి శాంతిభద్రతల పరిరక్షణలో రాజీలేని వైఖరిని ప్రదర్శించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను, వ్యూహాలను క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయడంలో ఆయన దిట్ట. చట్టాన్ని అతిక్రమించే వారు ఎవరైనా, ఎంతటి వారైనా సరే తనదైన శైలిలో 'లా అండ్ ఆర్డర్'ను కాపాడటంలో ఎక్కడా వెనకడుగు వేయలేదు. నేరాల నియంత్రణలోనూ, శాంతిభద్రతల పరిరక్షణలోనూ ఆయన చూపిన ప్రతిభను, సమర్థతను జిల్లా పోలీస్ బాస్ (ఎస్పీ) తో పాటు ఇతర ఉన్నతాధికారులు సైతం పలుమార్లు ప్రత్యేకంగా అభినందించడం విశేషం.

డ్యూటీలోనే కాదు.. ప్రజా సేవలోనూ ముందే..

"పోలీస్ అంటే కేవలం స్టేషన్‌కే పరిమితం కాకూడదు.. ప్రజల మనిషిగా ఉంటూనే, శాఖకు మంచి పేరు తేవాలి" అనే సూత్రాన్ని రమణారెడ్డి నిజం చేసి చూపించారు.

మండల పరిధిలోని గ్రామాలలో పర్యటిస్తూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేవారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు గ్రామాల్లో ప్రజానాయకుడిగా, ఒక నిజమైన ప్రజాసేవకుడిగా ఆయన సేవలందించారు. కౌన్సిలింగ్ ఇవ్వడంలో, గొడవలను సామరస్యంగా పరిష్కరించడంలో ఆయన చూపిన చొరవ అటు ప్రజలను, ఇటు పైఅధికారులను ఎంతగానో ఆకట్టుకుంది.

**లీడర్‌షిప్ క్వాలిటీస్.. సిబ్బందితో అద్భుత సమన్వయం!**

ఒక ఉత్తమ అధికారికి ఉండాల్సిన ప్రధాన లక్షణం లీడర్‌షిప్. రమణారెడ్డి తన స్టేషన్ సిబ్బందిని ఒక కుటుంబంలా నడిపించారు. విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమిస్తూ, తోటి సిబ్బందితో మంచి అనుసంధానాన్ని ఏర్పరచుకుని లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన స్టేషన్‌గా నిలబెట్టారు. సిబ్బందితో ఆయన పని చేయించుకునే తీరు, వారిని ప్రోత్సహించే విధానంపై శాఖలోని ఉన్నతాధికారులు సైతం ప్రశంసల వర్షం కురిపించారు.

శాఖా పరంగా గుర్తింపు.. ఘనంగా వీడ్కోలు!

రెండు సంవత్సరాలకు పైగా లక్ష్మీదేవిపల్లి ప్రజలకు ఎనలేని సేవలందించి, తన అద్భుతమైన పనితీరుతో ఉన్నతాధికారుల నమ్మకాన్ని చూరగొన్న ఎస్సై రమణారెడ్డి.. ఇప్పుడు జిల్లాలోనే అత్యంత కీలకమైన స్పెషల్ బ్రాంచ్ ( ఎస్ బి ) కు బదిలీపై వెళ్తున్నారు. ఆయన సమర్థతకు గుర్తింపుగానే ఈ బాధ్యతలు దక్కాయని పోలీస్ వర్గాలు అంటున్నాయి. తెరమీద మాత్రమే కాదు.. రియల్ లైఫ్ లో కూడా హీరోలు ఉంటారని నిరూపించిన రమణారెడ్డికి మండల ప్రజలు, తోటి సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలుకుతున్నారు. ఆయన కొత్త బాధ్యతలలోనూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తోటి అధికారులు, ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



## న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులివ్వాలి.

- ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాచలం యూనిట్ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 16,** బార్ కౌన్సిల్లో నమోదైన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులివ్వాలని ఐలూ రాష్ట్ర కమిటీ సభ్యులు టి.చైతన్య డిమాండ్ చేశారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 20న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలూ, తెలంగాణ రాష్ట్ర కమిటీ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొ న్నారు. అందుకు సంబంధించిన కరపత్రాలను భద్రాచలం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ ఆవరణలో న్యాయవాదులతో కలిసి ప్రదర్శించారు. ఈ ధర్నా కార్యక్రమానికి భద్రాచలం బార్ అసోసియేషన్ నుంచి న్యాయవాదులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా భద్రాచలం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు బండారు అరుణ్ చంద్, పాయం రవివర్మ, జిల్లా కమిటీ సభ్యులు యు గౌతమ్ కుమార్, సీనియర్ న్యాయవాది యం కిషోర్, న్యాయవాదులు ఎ అంజిలి కుమారి, శివకృష్ణ, కోరాడ శ్రీనివాస రావు,విజ్జగిరి రవితేజ, సౌజన్య, పి మధుబాబు, లక్ష్మణ్ మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

## పనీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలి- జిల్లా కలెక్టర్ అంకిత్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 16,** జిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ,అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ఇరిగేషన్, రెవెన్యూ, భూసేకరణ శాఖల అధికారులతో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్, సీతమ్మసాగర్ బహుళార్థక ప్రాజెక్టు, పులుసుబొంత ప్రాజెక్టు, సింగభూపాలెం ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ,పెండింగ్ అనుమతులు, సమస్య లపై పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మండలాల వారీగా భూసేకరణ పురోగతి, భూ సర్వే పనులు, వివిధ ప్యాకేజీల వారీగా పెండింగ్‌లో ఉన్న అంశాలు, కోర్టు కేసులు, అనుమతుల స్థితిగతులను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నీటిపారుదల శాఖకు సంబంధించిన ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై సమగ్రంగా చర్చించి, పనులు వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించారు.


ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించిన అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణమే పరిష్కరించాలని సూచించారు.

భూ సర్వే పనులను మరింత వేగవంతం చేసేందుకు అవసరమైతే అదనపు సర్వేయర్లను కేటాయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే భూసేకరణకు సంబంధించిన పెండింగ్ కోర్టు కేసులు, వివిధ అనుమతుల అంశాలను ప్రత్యేక దృష్టితో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ, ఇరిగేషన్, భూసేకరణ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టుల అమలుకు అవసరమైన భూమి సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.

ప్రాజెక్టుల పురోగతి జిల్లాలో అభివృద్ధికి కీలకమని, అందుకే ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవీంద్రనాథ్, డి ఆర్ ఓ పద్మావతి, ఆర్ డి ఓ మధు,సంబంధిత మండలాల తాసిల్దార్లు, ఇరిగేషన్ అధికారులు, భూ సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జప్తి శివనూర్ శివాలయం నిర్మాణం కోసం విరాళం అందజేసిన, చేగుంట ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ



**జూన్ 16 సి కే న్యూస్ చేగుంట/** నార్సింగి మండలం జాప్తి శివనూర్ గ్రామం లో అతి ప్రాచీన దేవాలయం నిర్మాణానికి (పుట్టు లింగం) గా వించబడుతున్న శివాలయ నిర్మాణానికి ప్రముఖ సంఘ సేవకులు ముస్లిం మైనార్టీ నాయకులు చేగుంట పట్టణ ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ, శివాలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా ఒక లక్ష, ఒక్క వేయి రూపాయలు విరాళంగా అందించారు, ఈ కార్యక్రమం లో చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్తులు పరుశరాములు దుర్గయ్య నరసయ్య, మల్లేష్, రాములు, తదితరలు పాల్గొన్నారు,

# చేగుంట సబ్ స్టేషన్ లో, విద్యుత్ సరఫరాలో అంతరాయం



**జూన్ 16 సి కే న్యూస్ చేగుంట :**చేగుంట మండల కేంద్రంలోని 33 కేవీ ఫీడర్ మరమ్మతులలో భాగంగా 11 కేవీ చందాయిపేట్, కసన్ పల్లి సబ్ స్టేషన్ పరిధిలోబుధవారం ఉదయం 7గంటల నుండి 11వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చేగుంట విద్యుత్ శాఖ ఏఈ వెంకట్ అప్పారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలోని మక్కారాజ్ పేట్, చందాయిపేట్, కసన్పల్లి, గ్రామాల్లో అన్ని వ్యవసాయ, ఇండస్ట్రీయల్ విద్యుత్ వినియోగదారులకు సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు సహకరించని వారు కోరారు.

# 25 ట్రిపుల అక్రమ ఇసుక నిల్వ సీజ్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలో పందిళ్ళపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 25 ట్రిపుల ఇసుక కుప్పల నిల్వలను చింతకాని మండల రెవిన్యూ అధికారులు మంగళవారం ఉదయం ఆర్ ఐ ఏకవీర సీజ్ చేశారు.ద

# చింతకాని మండల ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని, జూన్ 16: చింతకాని మండల ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గ ఎన్నికలు రాఘవపురం గ్రామంలోని కొండపర్తి గోవిందరావు బృందావన్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఝ జిల్లా ఇన్‌చార్జ్ అబ్బూరి ఉమామహేశ్వరరావు, మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ అంబటి శరత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా వంగూరి రమేష్ (గాంధీనగర్ కాలనీ), ఉపాధ్యక్షుడిగా చిట్టిమోదుల రాంబాబు (కొదుమూరు), ప్రధాన కార్యదర్శిగా కూచిపూడి బుచ్చిబాబు (తిమ్మినేనిపాలెం), సహాయ కార్యదర్శిగా తంగిరాల మాధవి (చిన్న మండవ) ఎన్నికయ్యారు.

కార్యవర్గ సభ్యులుగా పోట్ల సీతయ్య (లచ్చగూడెం), గోగుల నాగమణి (తిరుమలపురం), బండి రమేష్ (రైల్వే కాలనీ), దొడ్డ వీరబాబు (నర్సింహాపురం), చంద్రకాని నరసింహారావు (బస్వాపురం) ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వంగూరి రమేష్ మాట్లాడుతూ, ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ రద్దుకు సంబంధించిన వార్తలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉప సర్పంచ్‌ల హక్కులు, గౌరవాన్ని పరిరక్షించే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఈ నెల 25న నిర్వహించనున్న “చలో హైదరాబాద్” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఉప సర్పంచ్‌లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం, వార్డు సభ్యులకు రూ.3,000 గౌరవ వేతనం అందించాలని, గ్రామ పంచాయతీల్లో ఉప సర్పంచ్‌లకు ప్రత్యేకంగా కుర్చీ, టేబుల్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పనుల శిలాఫలకాలపై ఉప సర్పంచ్ పేరు తప్పనిసరిగా పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఉప సర్పంచ్‌ల ఆత్మగౌరవం, రాజ్యాంగబద్ధ హక్కులను ప్రభుత్వం పరిరక్షించాలని సమావేశం తీర్మానించింది.

# చింతకాని మండల ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని, జూన్ 16: చింతకాని మండల ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గ ఎన్నికలు రాఘవపురం గ్రామంలోని కొండపర్తి గోవిందరావు బృందావన్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఝ జిల్లా ఇన్‌చార్జ్ అబ్బూరి ఉమామహేశ్వరరావు, మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ అంబటి శరత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా వంగూరి రమేష్ (గాంధీనగర్ కాలనీ), ఉపాధ్యక్షుడిగా చిట్టిమోదుల రాంబాబు (కొదుమూరు), ప్రధాన కార్యదర్శిగా కూచిపూడి బుచ్చిబాబు (తిమ్మినేనిపాలెం), సహాయ కార్యదర్శిగా తంగిరాల మాధవి (చిన్న మండవ) ఎన్నికయ్యారు.

కార్యవర్గ సభ్యులుగా పోట్ల సీతయ్య (లచ్చగూడెం), గోగుల నాగమణి (తిరుమలపురం), బండి రమేష్ (రైల్వే కాలనీ), దొడ్డ వీరబాబు (నర్సింహాపురం), చంద్రకాని నరసింహారావు (బస్వాపురం) ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వంగూరి రమేష్ మాట్లాడుతూ, ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ రద్దుకు సంబంధించిన వార్తలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉప సర్పంచ్‌ల హక్కులు, గౌరవాన్ని పరిరక్షించే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఈ నెల 25న నిర్వహించనున్న “చలో హైదరాబాద్” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఉప సర్పంచ్‌లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం, వార్డు సభ్యులకు రూ.3,000 గౌరవ వేతనం అందించాలని, గ్రామ పంచాయతీల్లో ఉప సర్పంచ్‌లకు ప్రత్యేకంగా కుర్చీ, టేబుల్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పనుల శిలాఫలకాలపై ఉప సర్పంచ్ పేరు తప్పనిసరిగా పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఉప సర్పంచ్‌ల ఆత్మగౌరవం, రాజ్యాంగబద్ధ హక్కులను ప్రభుత్వం పరిరక్షించాలని సమావేశం తీర్మానించింది.



# ఆరోగ్యమే మహాభాగ్యం....

- **మహిళలకు అత్యున్నత ప్రాధాన్యత కల్పిస్తుంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం..**
- **స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆరోగ్య పరీక్షలు**
- **ఈ కార్య క్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గారు**

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల నియోజకవర్గంలో ధరూర్ మండల కేంద్రంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వయం సహాయక సభ్యులకు ఆరోగ్య పరీక్షలు ( హెల్త్ స్క్రీన్ ) కు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారు హాజరయ్యారు.

స్వయం సహాయక సంఘాలు సభ్యురాలకు ఆరోగ్య పరీక్షలు కేంద్రంలో రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే గారు...

ఎమ్మెల్యే గారి సమక్షంలో మహిళలకు రక్త పరీక్షలను ప్రారంభించడం జరిగినది.

ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ...

తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృతంలో మహిళా సంఘాల కు కు ఎక్కడ లేని విధంగా వినూత్న కొత్త పథకాన్ని అమలు చేసి గ్రామాలలో స్వయం సహాయక సంఘాల సభ్యురాలు ఉన్న ప్రతి ఒక్కరికి మండల లో ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆరోగ్య పరీక్షలు రక్త పరీక్షలు నిర్వహించి 30 రకాల పరీక్షలను చేయడం జరుగుతుందని మహిళల ఆరోగ్యాన్ని కూడా ప్రభుత్వం కాపాడడానికి అండగా ఉంటుందని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఏదైనా పరీక్షలు రక్త పరీక్షలు చేయించుకున్న రెండు, మూడు వేల రూపాయలు ఖర్చు అవుతుంది. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండా ప్రభుత్వమే కచ్చితంగా ప్రతిరోజు 50 మంది మహిళలకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుంది. నెల రోజులకు ఒకసారి ప్రతి ఒక్క మహిళ ఆరోగ్య సంబంధించిన పరీక్షలను చేయించుకోవాలి మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబంలో అందరూ కూడా ఆరోగ్యంగా ఉండడానికి సాధ్యమవుతుంది అని తెలపారు.

మహిళలు ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ...

స్వయం సహాయక మహిళా సంఘాలకు ప్రభుత్వం రుణాలను ఇచ్చి మహిళలు కూడా ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుంది కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుంది.

అదేవిధంగా మహిళలకు అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఉచిత బస్సు సౌకర్యం మహిళ సంఘాల ఉన్న ప్రతి ఒక్క మహిళలకు చీరలను, ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతి ఒక్క సంక్షేమ పథకంలో మహిళలకు మొదటి ప్రాధాన్యతకు ప్రభుత్వం కల్పిస్తూ మహిళా సాధికారికానికి కృషి చేస్తుందని




తెలిపారు.

ఇప్పటికే ధరూర్ మండలం మహిళా సమైక్య ద్వారా బస్సును ఆర్టీసీ బస్సును కేటాయించడం జరిగింది వారికి ఆర్టీసీ ద్వారా 70 వేల రూపాయలు మండల ఖాతాలో నమోదు కావడం జరుగుతుంది అని తెలిపారు.

త్వరలోనే ధరూర్ మండల కేంద్రంలో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు స్థలం స్వీకరించడం జరుగుతుంది. సోలార్ను కేటాయించడం జరుగుతుంది దీని ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం జరుగుతుంది. అదేవిధంగా మహిళలకు వ్యాపార విధంగా అభివృద్ధి చెందాలని వ్యాపార సంస్థలు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా వారికి కావాల్సిన రుణములు ప్రభుత్వం నుండి వచ్చే విధంగా సబ్సిడీ మరియు మహిళా సంఘాల ద్వారా వచ్చే రుణాలను అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అని తెలిపారు.

ప్రతి ఒక్క మహిళ ఈ అవకాశాన్ని సభ్యులను చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని అప్పుడే మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

చేయి చేయి కలుపుదాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం ...

వైద్యాధికారాలు గారు మాట్లాడుతూ ...లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్య కోసం ప్రత్యేకంగా మహిళా సంఘాలలో మహిళా సమాఖ్య సభ్యురాలకు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడానికి రక్తం ద్వారా ఆరోగ్య పరిక్షలు చేయించి 30 రకాల వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తుంది వారికి సమస్య సంబంధించిన రిపోర్టును వారి మొబైల్ కి 24 గంటల్లో వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి ఆరోగ్యంగా నిండు నూరేళ్లు జీవించాలని సూచించారు.

ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ధరూర్ సర్పంచులు సంఘం అధ్యక్షులు డి. ఆర్. విజయ్, జిల్లా మహిళా సమైక్య సెక్రెటరీ సంగీత, వీ=ూ, వీూణూ, మండల వైద్యాధికారాలు, సిబ్బంది, యువ నాయకులు సంజీవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 4లక్ష రూపాయల ఎూజ లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే గారు



**సికె న్యూస్ ప్రతినిధి గద్వాల్:**ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండలం పరిధిలో ములకలపల్లి గ్రామానికి చెందిన తెలుగు రవి o/శీ తెలుగు సీతారాములు కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 4లక్ష రూపాయల ఎూజ లెటర్ ను లిగద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా అందజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు జీ వేణుగోపాల్ , సర్పంచ్ బోయ రాముడు , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించండి

**సర్పంచ్ మడిపల్లి అంబిక.**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలో రేపల్లెవాడ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్: మడిపల్లి అంబికా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ అంబికా మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదివించాలని కోరారు ప్రవేట్ పాఠశాల మాయలో పడి ప్రభుత్వ విద్యను దూరం చేసుకోవద్దని కోరారు అదేవిధంగా ప్రభుత్వాలు కూడా గవర్నమెంట్ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 5 పర్సెంట్ రిజర్వేషన్లు గవర్నమెంట్ పాఠశాల చదివిన విద్యార్థులకు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరినారు ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ బండి వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీ రామారావు, గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి..

- **“కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకులు అభిజిత్ పై జరిగిన దాడిని ఖండిస్తూ.”**
- **“ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..”**
- **“విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అసమర్థ ప్రభుత్వం అని మండీ పాటు..”**
- **“23 లక్షల విద్యార్థుల జీవితాలను నాశనం చేసిన ధర్మేంద్ర ప్రధాన్ పై దేశ ద్రోహం కేసులు పెట్టాలి..”**

**“ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్”**


కేంద్ర ప్రభుత్వ మతోన్మాద అ ప్రజాస్వామిక విధానాల కారణంగా ప్రస్వామ్యం కునారిల్లుతోందని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు.జైపూర్ లో జరిగిన నిరసన ర్యాలీ లో పాల్గొన్న కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే మీద జరిగిన దాడిని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి తీవ్రంగా ఖండించారు. దేశంలో పెరిగిపోతున్న అవినీతి, నీట్ పేపర్ లీకేజి, ఇంకా వివిధ పరీక్ష పత్రాల లికేజి పైన యువత ముందుకు వచ్చి కేంద్ర ప్రభుత్వం పై తమ దిక్కార స్వరాన్ని ప్రకటిస్తే వారి పైన దాడులు చేయడం హేయమైన చర్య అని ఆయన అన్నారు .ఇదే అంశం పై నర్సింహా మూర్తి స్పందిస్తూ మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ప్రజలు పాలకుల పై అసంతృప్తి వ్యక్తం చేయడం, ప్రశ్నించడం హేతు బద్ధమేనని అన్నారు. ప్రశ్నయే ప్రజా స్వామ్యానికి, ప్రగతి కి అసలైన పునాది అన్నారు. గత ప్రభుత్వాన్ని ప్రశ్నించి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రజలు ప్రజా సంఘాలు ప్రశ్నిస్తే దాడులకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అన్నారు. విద్యార్థులకు ఈ దేశ ప్రజల కోసం పోటీ పడి పాటుపడే వైద్య వృత్తిలోకి వెళ్లేందుకు నిర్వహించే నీట్ పరీక్ష పత్రాలను పకడ్బందీగా ఏర్పాట్లు చేయకపోవడం సిగ్గు చేటు అన్నారు. పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేని పనినికిమాలిన ప్రభుత్వం అని మండిపడ్డారు. దేశంలో అవినీతి పోవాలి, ఉద్యోగ ఉపాధి కల్పన జరగాలని దేశ యువత పాలకులను నిలదీస్తోంది అన్నారు. పన్నెండు ఏళ్లుగా ఈ దేశంలో ఇప్పటి వరకు 89 పరీక్ష పత్రాలు లికేజి అయ్యాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో జవాబుదారితనం కరువైందన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి రైల్వే మంత్రిగా ఉన్నప్పుడు రైలు ప్రమాదం జరిగితే అందుకు ఆయన నైతిక బాధ్యత వహించి తనపదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పత్రాల లికేజి కారణంగా 22 లక్షలు మంది విద్యార్థుల జీవితాలు దేశ భవిష్యత్ ప్రమాదం లో పడిందన్నారు. దేశ ప్రతిష్టను, సమగ్రతను దెబ్బతిసిన విద్యాశాఖ మంత్రి పై దేశ ద్రోహం కేసులు పెట్టాలని అన్నారు. ప్రశ్నిస్తే దేశం ద్రోహం కేసులు పెట్టే పాలకులు దేశాన్ని ఈ దేశ ప్రజలను మోసం చేసే వాళ్ళ పైన ఎందుకు కేసులు పెట్టరని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర నుండి యాభై శాతం పన్నులు కేంద్రానికి కడితే రాష్ట్రం లో ఉన్న 26 వేల గ్రామాల్లో ఒక్క పాఠశాల కూడా కట్టలేదన్నారు. ఈ దేశ సంపదను ఆదానిలు అంబానీలు పక్కదేశాలకు అమ్ముకుంతున్నారని అన్నారు. అది ఈ దేశ ప్రజల బతుకులను అమ్ముకోవడమే అన్నారు. ఇప్పుడిప్పుడే వైద్య, ఇంజనీరింగ్, టెక్నికల్ విద్య వైపు అడుగులు వేస్తున్న ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఈ పేపర్



లికేజి ల వల్ల చరిత్రాత్మకమైన అన్యాయం జరిగిందన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ప్రజలు, ప్రజాస్వామిక సంఘాలు, మేధావులు ముందుకు రావాలని కేవలం పట్టణాల్లోని యువత మాత్రమే కాదు పల్లెల్లోనే యువత కూడా ఈ కాక్రోచ్ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు...

## గద్వాల మున్సిపాలిటీలో టెండర్ దరఖాస్తుదారులకు ఇబ్బందులు -- ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్....

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల .....



సి కే న్యూస్ గద్వాల మున్సిపాలిటీ కార్యాలయంలో వెజ్, నాన్-వెజ్ మార్కెట్ దుకాణాల ఓపెన్ వేలం దరఖాస్తుల స్వీకరణకు ఈరోజు చివరి తేదీ కావడంతో టెండర్ దారులు పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే దరఖాస్తు ఫారాలు ఎక్కడ లభిస్తాయనే విషయంపై స్పష్టమైన సమాచారం లేకపోవడంతో వారు అయోమయానికి గురయ్యారు.

మున్సిపాలిటీ కార్యాలయంలో టెండర్ దరఖాస్తుల కోసం ప్రత్యేక కౌంటర్ లేకపోవడంతో దరఖాస్తుదారులు ఒక విభాగం నుంచి మరో విభాగానికి తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వేలంలో పాల్గొనడానికి వచ్చిన పలువురు టెండర్ దారులు అవసరమైన సమాచారం కోసం అధికారులను వెతుక్కోవాల్సిన పరిస్థితి నెలకొన్నదని తెలిపారు.

ఈ విషయమై విలేకరి మున్సిపల్ రెవెన్యూ అధికారి రాజేష్‌ను సంప్రదించగా, టెండర్ దరఖాస్తుదారులు నేరుగా రెవెన్యూ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు తీసుకుని టెండర్‌లో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. అయితే దరఖాస్తుల పంపిణీ కోసం ప్రత్యేక కౌంటర్ లేదా సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

టెండర్ ప్రక్రియలో పారదర్శకతతో పాటు ప్రజలకు సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని పలువురు కౌన్సిలర్లు అభిప్రాయపడుతున్నారు. టెండర్ దారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మున్సిపల్ రెవెన్యూ అధికారిని కౌన్సిలర్లు కూడా ప్రశ్నించినట్లు సమాచారం.

టెండర్ దరఖాస్తుల స్వీకరణ చివరి రోజునే ఇటువంటి పరిస్థితులు తలెత్తడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్న టెండర్ దారులు, వెంటనే ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తుల పంపిణీ మరియు స్వీకరణ ప్రక్రియను సులభతరం చేయాలని కోరుతున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ స్పందించి భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, టెండర్ దారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి టెండర్ అప్లికేషన్ ఫారాలు అందించే ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## చెత్త డంపింగ్ యార్డును తలపిస్తున్న 17వ వార్డు,



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల్
పట్టించుకోని మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్మన్
గద్వాల 17వ వార్డులో చెత్త కుప్పలు... డంపింగ్ యార్డ్‌గా మారిన ప్రాంతం
జోగులాంబ గద్వాల జిల్లా

జిల్లా కేంద్రంలోని 17వ వార్డులో రోడ్డు పక్కన, కాలువ గట్టున చెత్తాచెదారం పేరుకుపోయి డంపింగ్ యార్డ్‌ను తలపిస్తోంది. పాత బట్టలు, పరుపులు, ప్లాస్టిక్ వ్యర్థాలతో ఆ ప్రాంతమంతా నిండిపోయింది.

దుర్వాసన కారణంగా చుట్టుపక్కల ప్రజలు, దారిన పోయేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుక్కలు, పందులు చెత్తను తినడంతో రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువలోకి కూడా చెత్త చేరడంతో నీరు కలుషితం అవుతోంది.

ఈ సమస్యపై మున్సిపల్ చైర్మన్ పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి చెత్తను తొలగించి, శాశ్వత పరిష్కారం చూపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు

## ఏబిడి లిక్కర్ ఫ్యాక్టరీపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలి...

- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు



పెబ్బేరు జూన్16 (సి కే న్యూస్) పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో ఉన్న ఏబిడి లిక్కర్ ఫ్యాక్టరీలో కార్మికుల భద్రత మరియు శ్రమకు తగ్గ కార్మికుల వేతనాలు అందజేయాలని, పర్యావరణం జాగ్రత్తలు తీసుకోని కారణంగా లిక్కర్ ఫ్యాక్టరీ పరిసరాలో లిక్కర్ ఫ్యాక్టరీ ద్వారా వచ్చే వ్యర్థాలతో దుర్వాసన అదేవిధంగా పంటలు దెబ్బ తినే పరిస్థితి ఉందని అధికారులు తమ విచారణ జరుగుతుంది ఏబీడీ లిక్కర్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని మంగళవారం బిజెపి నాయకులు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రంగాపురం ప్రక్కనే ఉన్న కృష్ణానదికి కలుషితమైన నీటిని పంపడం జరుగుతుందని,అవసరానికి మించి కృష్ణ నీటిని హై స్పీడ్ మోటార్లతో నీటిని దుర్వినియోగం చేస్తున్నందున లిక్కర్ ఫ్యాక్టరీ పై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతి నాయుడు,బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు నాగరాజా యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి సర్వేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఇండియన్ బ్యాంకు వద్ద పోలీస్ బందోబస్తు..!

### బ్యాంకు వద్ద మహిళలకు రక్షణ: రంగంలోకి దిగిన కొత్తగూడ పోలీసులు

### చైన్ స్నాచింగ్ కు చెక్




మహబూబాబాద్:సి కే న్యూస్ జిల్లాలోని కొత్తగూడ మండల కేంద్రంలో గల ఇండియన్ బ్యాంక్ వద్ద మహిళల భద్రత కోసం పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. మహిళల సంఘాలకు లోన్లు.. బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు వచ్చే మహిళలను లక్ష్యంగా చేసుకుని గొలుసు దొంగతనాలు..చైన్ స్నాచింగ్...జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బృందం బ్యాంక్ వద్ద బందోబస్తును కట్టుదిట్టం చేశారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, బ్యాంక్ వద్దకు వచ్చే మహిళలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు



సి కే న్యూస్ పాకాల కొత్తగూడ లో నూతన డిగ్రీ కళాశాల ప్రారంభ ప్రచార కార్యక్రమంను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి లక్ష్మణ్ నాయక్ మరియు అధ్యాపక బృందం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం చుట్టుపక్కల ప్రాంతాలైన కొత్తగూడ, గంగారం,గూడూరు జూనియర్ కాలేజీ లను సందర్శిస్తూ అక్కడి కళాశాల ప్రిన్సిపాల్ లను డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు తమ సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది. అలాగే దోస్త్ లో భాగంగా మూడో విడతలో ఈనెల 21వ తారీకు వరకు విద్యార్థిని విద్యార్థులు అప్లై చేసుకోవాలని సూచించారు. అలాగే పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు అవగాహనను కల్పించడం జరిగింది.

మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ మండలం పాకాల కొత్తగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోనూతన డిగ్రీ కళాశాల ప్రారంభమైనట్లు నూకల రామచంద్ర రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాబాద్ ప్రిన్సిపాల్ , పాకాల కొత్తగూడ నూతన డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి లక్ష్మణ్ నాయక్ వివరించారు.

మహబూబాబాద్ జిల్లా పరిధిలోగల పాకాల కొత్తగూడ లో నూతన డిగ్రీ కళాశాల లో ఈ విద్యా సంవత్సరం నుంచి అనగా 2026- 27 నుంచి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు, కావున ఈ ప్రాంత చుట్టుపక్కన విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి లక్ష్మణ్ నాయక్ తెలియజేశారు. అడ్మిషన్లకు సంబంధించిన వివిధ కోర్సుల వివరాలు B.A. ( English Medium)
B.com ( computer science) English medium
B.Sc.( Life science )English medium
B.Sc. (physical science) English medium
పై నాలుగు కోర్సులలో ఒక్కొక్క కోర్సులో పరిమితమైన 60 సీట్లు మాత్రమే కలవని కళాశాల ప్రిన్సిపాల్ వివరించడం జరిగింది. ఏమైనా సందేహాలు ఉంటే మరిన్ని వివరాలకు ఈ నెంబర్కు సంప్రదించగలరు. 9908127796 ఎన్ సుదర్శన్ (జూనియర్ అసిస్టెంట్).

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి..

తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.కళ్లకు వెలుగు... జీవితానికి వెలుగు ప్రజలందరి ఆరోగ్య దృష్టిని కాపాడే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం అందరికీ ఓ వరం లాంటిది. అరుదైన ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకొని, మీ కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోండి. ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగువీరబాబు కోరారు.బుధవారం ఉదయం అనగా నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబుకోరారు.వాసన్ ఐ కేర్ హాస్పిటల్-ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కంటి వైద్య శిబిరంలో ఉచితంగా అన్ని రకాల కంటి పరీక్షలు అనగా దగ్గర చూపు, దూరపు చూపు, మొదలగు అన్ని రకాల కంటి పరీక్షలు జరిపి అవసరం ఉన్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తామని క్యాంపు నిర్వాహకులు వెల్లడించారు.

## వానాకాలం కరీఫ్ రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి.....

- యాప్ తో సంబంధం లేకుండా రైతాంగానికి మందు కట్టలు అందుబాటులో ఉంచాలిలి.
- రైతుల మొక్కజొన్న డబ్బులు వెంటనే రిలీజ్ చేయాలి...
- మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.వానాకాలం కరీఫ్ సీజన్ మొదలైందున రైతులకు పెట్టుబడి సహాయం గా రైతు భరోసా విడుదల చేయాలని డిమాండ్ చేశారు ... నాగలవంచ గ్రామంలోని వంకాయల పార్టీ లచ్చయ్య నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ యాప్ తో సంబంధం లేకుండా రైతులకు మందుకట్టలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.రైతులను ఇబ్బంది పెట్టకుండా మొక్కజొన్నల డబ్బులు వెంటనే రిలీజ్ చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మంకెన రమేష్ మాజీ కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు,మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయల పట్టి లచ్చయ్య,మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్ నాయకులు గడ్డం శ్రీను పిన్నెల్లి శ్రీనివాస్, సామినేని అప్పారావు, సర్పంచ్లు మాజీ సర్పంచులు చాపల మడుగు వీరబాబు, తిరుపతి కొండలరావు,కన్నీబోయిన కుటుంబరావు,సిలార్ సాబ్, డేవిడ్ ముఖ్యులు శెట్టి సురేష్,అంబటి వెంకటి,ముప్పిడి వెంకటేశ్వర్లు,తుమ్మలపల్లి శ్రీను, వనం నాగయ్య,కాటమనేని మహేష్ పచ్చగాని వీరబాబు, జావీద్,మదర్ సాబ్, నల్లమోతు రాంబాబు, నాదెండ్ల వెంకట్, మీరా సాబ్, షబ్బీర్, జలగబోయిన కృష్ణ, కోప్పూరి నవీన్, చలమయ్యతదితరులు పాల్గొన్నారు.

# సీకే న్యూస్ కథనం ప్రజల్లోనే కాకుండా ఉన్నతాధికారుల్లోనూ చలనం తెచ్చింది.

- "సికె న్యూస్ క్షేత్రస్థాయి సమగ్ర కథనానికి స్పందించిన అధికార యంత్రాంగం"
- "ఏటూరునాగారంలో నిమ్మదించిన భూ వాగ్వాదం నిరసన."
- "ఏటూరునాగారం మండల కేంద్రంలో భూ వాగ్వాదం జోరు."
- "గిరిజన - గిరిజనేతర వర్గాల మధ్య ఉత్కంఠ పోరు"
- "పోలీస్ శాఖకు తలనొప్పిగా మారిన భూ వాగ్వాదం."
- "శాంతియుత నిరసనలో హక్కుదారులకు న్యాయం చేస్తామంటూ సంబంధిత అధికారుల హామీ"

"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"
ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో భూ వాగ్వాదం నిరసన

స్థానిక గిరిజన, గిరిజనేతర వర్గాల మధ్య తీవ్ర ఉత్కంఠ రేపిన భూ వివాదం ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది. గత కొన్ని ఏళ్లుగా ఇరు వర్గాల మధ్య నడుస్తున్న భూ వాగ్వాదం తీవ్ర రూపం దాల్చడంతో ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే, 'సీకే న్యూస్' పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన ప్రభుత్వ అధికార యంత్రాంగం మరియు పోలీస్ శాఖ సకాలంలో జోక్యం చేసుకోవడంతో సమస్య శాంతియుతంగా సమసిపోయింది...

ఉత్కంఠ రేపిన గిరిజన - గిరిజనేతర వివాదం

ఏటూరునాగారం పరిధిలోని సదరు భూమిపై హక్కుల విషయమై గిరిజనులు, గిరిజనేతరుల మధ్య గత కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఇరు వర్గాలు ఆ భూమి తమదేనంటూ పట్టుబట్టడంతో పరిస్థితి ఎటు దారితీస్తుందోనన్న ఆందోళన వ్యక్తమైంది. ఈ క్రమంలోనే న్యాయం జరగాలంటూ ఇరు వర్గాలు పోటాపోటీగా నిరసనలకు దిగడంతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

'సీకే న్యూస్' కథనంతో కదిలిన యంత్రాంగం



ఈ సున్నితమైన భూ వివాదంపై 'సీకే న్యూస్' క్షేత్రస్థాయి పరిశీలన చేసి, సమగ్ర కథనాన్ని ప్రచురించింది. ఈ కథనం స్థానిక ప్రజల్లోనే కాకుండా ఉన్నతాధికారుల్లోనూ చలనం తెచ్చింది. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి, అధికారులను రంగంలోకి దించింది.

రంగంలోకి పోలీస్ శాఖ.. చర్చలు సఫలం

పరిస్థితి చేజారిపోకుండా పోలీస్ శాఖ అత్యంత చాకచక్యంగా వ్యవహరించింది. ఇరు వర్గాల నాయకులను, బాధితులను పిలిపించి శాంతియుత వాతావరణంలో చర్చలు జరిపింది. ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా, ఇరుపక్షాల వాదనలను ఓపికగా విన్న పోలీసులు.. చట్ట పరిధిలోనే సమస్య పరిష్కారమవుతుందని నచ్చజెప్పడంలో కీలక పాత్ర పోషించారు. గిరిజన, గిరిజనేతర వర్గాలు సైతం పోలీసుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి శాంతియుత నిరసనతో తమ నిరసనను ముగించారు.

పూర్తి విచారణ జరిపి హక్కుదారులకే భూమీ అని అధికారులు ఇరువర్గాలను కొంత సమయం కోరడంతో నిరసనకు దిగిన ఇరు వర్గాలు నిమ్మదించారు. ఎట్టకేలకి రెవిన్యూ శాఖ నేరుగా రంగ ప్రవేశం చేసి,

రెవెన్యూ మరియు అధికార యంత్రాంగం ఇరు వర్గాలకు స్పష్టమైన హామీ ఇచ్చింది. వివాదాస్పద భూమికి సంబంధించిన అన్ని రికార్డులను, పత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తామని అధికారులు తెలిపారు.

ఈ భూమిపై పూర్తి స్థాయిలో పారదర్శకమైన విచారణ జరుపుతాం. చట్టప్రకారం అసలైన హక్కుదారులు ఎవరో తేల్చి, వారికే భూమి దక్కేలా పూర్తి బాధ్యత తీసుకుంటాం" అని అధికారులు ఇరు వర్గాలకు భరోసా ఇచ్చారు.

అధికారుల నుంచి స్పష్టమైన హామీ రావడంతో ఇరు వర్గాల ప్రజలు శాంతించారు. సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం పట్ల, శాంతిభద్రతలను కాపాడిన పోలీస్ యంత్రాంగం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు...

## సంపాదకీయం

# శాంతి ..శాంతి.. శాంతి!

అమెరికా-ఇరాన్ మధ్య 100 రోజులకు పైగా సాగిన యుద్ధానికి తెరపడేందుకు పాకిస్తాన్, కతార్ మధ్యవర్తిత్వంలో అవగాహన పత్రం ఖరారైంది. జెనీవాలో అధికారిక సంతకం జరగనుంది. హర్మ్యూజ్ జలసంధి తెరుచుకోనుందని ట్రంప్ ప్రకటించగా, లెబనాన్‌తో సహా అన్ని రంగాల్లో వెంటనే శాశ్వత కాల్పుల విరమణ అమలవుతుందని ఇరాన్ ప్రకటించింది. అయితే గాజాలో దాడులు ఆపకుండా, లెబనాన్‌లో సైన్యాన్ని ఉపసంహరించుకోబోమని నెతన్యాహు మొండికేయడంతో ఇజ్రాయెల్ వైఖరి శాంతి ప్రక్రియకు సవాలుగా మారింది. స్తంభింపజేసిన నిధుల విడుదలపై అమెరికా-ఇరాన్ మధ్య భిన్నవాదనలు కొనసాగుతుండటంతో ఒప్పందం అమలుపై సందేహాలూ లేకపోలేదు. పశ్చిమాసియాలో శాంతి నెలకొనాలంటే ఇరాన్‌తో ట్రంప్ చర్చలు, నెతన్యాహును కట్టడి చేయడం అనివార్యం!

పశ్చిమాసియా మహాఖండంలో నెలల తరబడి రగులుతున్న యుద్ధాగ్ని చివరకు చల్లారే సూచనలు కనిపిస్తున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య జరిగిన 100 రోజులకు పైగా నడిచిన యుద్ధానికి తెరపడేందుకు రెండు దేశాలూ ఒక అవగాహన పత్రంపై ఏకాభిప్రాయానికి వచ్చాయి. పాకిస్తాన్, కతార్ దేశాల మధ్యవర్తిత్వంలో సాధ్యమైన ఈ ఒప్పందం శుక్రవారం స్విట్జర్లాండ్‌లోని జెనీవా నగరంలో అధికారికంగా సంతకమవుతుంది. ఆ క్షణంలోనే హర్మ్యూజ్ జలసంధి అధికారికంగా తెరచుకుంటుంది. ఈ జలసంధి ప్రపంచ చమురు సరఫరాకు జీవనాడి. అది విముక్తమైతే ఆసియా దేశాలకు అవిచ్ఛిన్నంగా చమురు, సహజవాయువు లభ్యమవుతాయి. అయితే ఈ శుభవార్త నిజంగా శాంతిగా పరిణమించాలంటే ఇంకా అనేక కీలకమైన సవాళ్ళను అధిగమించాల్సి ఉంది. ముఖ్యంగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తీరు, ఇరాన్ అణు ఆకాంక్షలు మరియు రెండువైపులా మధ్య ఆర్థిక అంచనాల్లో తీవ్రమైన అంతరాలు.. ఇవన్నీ శాంతి ప్రక్రియపై నీలినీడలను కప్పుతున్నాయి. విజ్ఞత గెలిచిందని ఆశించాలి, కానీ అప్రమత్తత తప్పనిసరి.!

ఈ ఒప్పందానికి వెనుక ఉన్న చరిత్ర సంక్లిష్టమైనది. అమెరికా మరియు ఇజ్రాయెల్ ఈ యుద్ధాన్ని ప్రారంభించాయి. ఇరాన్ అణు కార్యక్రమంపై బలప్రయోగం చేయాలని ట్రంప్ పాలన నిర్ణయించుకుంది. ప్రతిగా ఇరాన్ హర్మ్యూజ్ జలసంధిని దిగ్బంధించింది. ఇప్పుడు 60 రోజుల కాలపరిమితిలో అనేక షరతులు నెరవేరాల్సి ఉంది. అయితే ఇప్పటికే రెండు దేశాల మధ్య ముఖ్యమైన అర్థం తేడాలు బహిర్గతమవుతున్నాయి. ఇరాన్ ఉప విదేశాంగమంత్రి కాజెమ్ ఘరీబాబాదీ అగ్రిమెంట్ అమలుకు అమెరికా ముందుగా స్తంభింపజేసిన ఇరాన్ నిధులను విడుదల చేయాల్సి ఉంటుందన్నారు. కానీ అమెరికా అధికారి దీన్ని ఖండిస్తూ ఇది "పర్ఫార్మెన్స్ ఆధారిత ఒప్పందం" అని, ఇరాన్ నిబద్ధత చూపితేనే నిధులు వదులుతామంటున్నారు. ఈ అంతరం చిన్నదిగా కనిపించినా, చర్చలు ముందుకు సాగకపోవడానికి ఇదే పెద్ద అవరోధం. ఇక అసలు సమస్య -ఇజ్రాయెల్ వైఖరి. ప్రధాని నెతన్యాహు ఈ ఒప్పందాన్ని నేరుగా ఆమోదించకుండా.. నేను, ట్రంప్ "ఎప్పుడూ ఒకే అభిప్రాయంలో ఉండము" అని వ్యాఖ్యానించారు. అంతేకాక ఇజ్రాయెల్ దక్షిణ లెబనాన్, గాజా లేదా సిరియా నుండి వైదొలగే ప్రసక్తే లేదంటున్నారు. అమెరికా-ఇరాన్ ఒప్పందం ఖరారవ్వడానికి కొన్ని గంటలముందే నెతన్యాహు, రక్షణమంత్రి ఇజ్రాయెల్ కాట్జ్.. హిజ్బుల్లా దాడులకు ప్రతిస్పందనగా బీరూత్‌లోని దాహియే ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకోమని సైన్యానికి ఆదేశాలిచ్చారు. గాజాలో యుద్ధవిరమణ ప్రకటించినా ఇజ్రాయెల్ దాడులతో మృతుల సంఖ్య 73,000 దాటిందని అధికారులు చెబుతున్నారు. ఇది ఒప్పందం సారాంశాన్నే ప్రశ్నార్థకం చేస్తుంది. ఇజ్రాయెల్ ప్రతిపక్ష నాయకుడు యాయిర్ లపిద్ -ఈ ఒప్పందం "ఇజ్రాయెల్ విదేశాంగ మరియు భద్రతా విధానంలో అత్యంత దిగ్భ్రాంతికరమైన వైఫల్యాలలో ఒకటి" అని నెతన్యాహుపై విమర్శలు చేశారు.

ఇరాన్ అణు కార్యక్రమం విషయంలోనూ అస్పష్టత తొలగిపోలేదు. ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ అంతర్జాతీయ అణు పరిశీలకులు ఇరాన్‌లోకి తిరిగి అనుమతించబడతారని చెప్పారు, అయితే ఒప్పందం పేజీ ఒకటిన్నర మాత్రమే ఉందని, భవిష్యత్తు సాంకేతిక చర్చల్లో వివరాలు తేలతాయని పేర్కొన్నారు. అంటే కీలకమైన అణు నిరాయుధీకరణ అంశం ఇంకా అలా వేలాడుతూనే ఉంది. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమం, గల్ఫ్ దేశాలపై దాడులు, హిజ్బుల్లా-హమాస్ వంటి ప్రాక్సీ సంస్థలకు మద్దతు.. ఇవన్నీ ఎప్పటికైనా పూర్తి శాంతికి అవరోధంగా నిలుస్తాయి. భారతదేశం కూడా ఈ యుద్ధంలో ముగ్గురు నావికులను పోగొట్టుకుంది. హార్మ్యూజ్ జలసంధి తెరుచుకోవడం భారత ఇంధన భద్రతకు ఎంతో కీలకం.

శాంతి ఒప్పందం విజయవంతంగా అమలు కావాలంటే అమెరికా రాష్ట్రపతి ట్రంప్ ముందు రెండు భారీ పరీక్షలు ఉన్నాయి. ఇరాన్‌ను ఒప్పించడంకంటే ఇజ్రాయెల్‌ను అదుపులో పెట్టడం మరింత కష్టం కావొచ్చు. ట్రంప్ శుక్రవారం జెనీవాకు వెళ్ళడం తానే తిరస్కరించారు. బదులుగా ఉపాధ్యక్షుడు వాన్స్ సంతకాల వేడుకకు హాజరవుతారు. నెతన్యాహుపై ట్రంప్ "పిచ్చివాడు" అని ఫోన్‌లో అన్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఇది ఇజ్రాయెల్-అమెరికా సంబంధాల్లో లోతైన ఉద్రిక్తతను సూచిస్తుంది. అయినా ట్రంప్ ఇప్పుడైనా నెతన్యాహుకు మేలుకొలుపు ఇవ్వడం ప్రారంభించారంటే అది శుభ పరిణామం. ఇజ్రాయెల్-లెబనాన్ యుద్ధవిరమణ అనేకసార్లు పొడగించబడింది. ఏప్రిల్ 16 నుండి ప్రారంభమైన కాల్పుల విరమణ మే 15న మరో 45 రోజులు పొడగించబడింది. ఈ నేపథ్యంలో నెతన్యాహు మళ్ళీ ఒప్పందాన్ని పణంగా పెడతారేమోనని ప్రపంచం ఆందోళనగా చూస్తుంది.

రష్యా అధ్యక్షుడు పుతిన్‌కూ ఈ సందేశం వర్తిస్తుంది. డ్రోన్ ఆయుధాలతో కూడిన అసమతుల్య యుద్ధంలో ఏ దేశమూ విజేత కాదు. తుది విజయం చర్చల మేజు వద్దే సాధ్యం. హమాస్, హిజ్బుల్లాలూ ఇప్పుడు ఆత్మపరీక్ష చేసుకోవాల్సిన తరుణం వచ్చింది. ఇకనైనా వినాశకరమైన హింసామార్గాన్ని విడనాడి నిర్మాణాత్మకమైన జీవన మార్గాలవైపు నడవాలి. జెనీవా సంతకం కేవలం ఒక కాగితపు ముక్క కాకూడదు. అది నిజంగా పశ్చిమాసియాలో మానవ జీవితాలకు భరోసా ఇచ్చే శాంతి ప్రస్థానానికి పునాది రాయిగా నిలవాలి. హర్మ్యూజ్ జలసంధి నుండి గాజా వీధుల వరకూ, బీరూత్ నుండి టెహ్రాన్ వరకూ -మానవత్వం గెలవాలి, ఆయుధాలు చల్లారాలి!!



# విలువలు తెలిస్తే.. నిర్ణయాలు సులువు

జీవితంలో లేదా వ్యాపారంలో సరైన నిర్ణయాలు తీసుకోవడం ఎప్పుడూ సవాలే. కానీ మన నైతిక విలువలు, సిద్ధాంతాలపై మనకు స్పష్టత ఉంటే ఎలాంటి కష్టమైన నిర్ణయమైనా చాలా సులభంగా తీసుకోవచ్చని ప్రముఖ వ్యాపారవేత్త రాయ్ ఈ డిస్నీ చెబుతున్నారు.

జీవితంలో ప్రతి ఒక్కరూ ఏదోక దశలో కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. అలాంటి సమయంలో మనకు సరైన దిశానిర్దేశం చేసే అద్భుతమైన సూక్తిని రాయ్ ఈ డిస్నీ అందించారు. వ్యక్తిగత జీవితంలోనైనా, వృత్తిపరమైన రంగంలోనైనా సరైన ప్రయాణాన్ని ఎంచుకోవడానికి ఈ సూత్రం ఎంతో ఉపయోగపడుతుంది.

**అసలు ఈ సూక్తి అంతరార్థం ఏమిటి?**

"మీ విలువలు మీకు స్పష్టంగా తెలిసినప్పుడు, నిర్ణయాలు తీసుకోవడం చాలా సులభం అవుతుంది" అని రాయ్ డిస్నీ పేర్కొన్నారు. ఈ మాటలు సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలను, స్వీయ అవగాహనను ప్రతిబింబిస్తాయి. మన నైతిక విలువలు, నమ్మకాలపై మనకు పూర్తి స్పష్టత ఉన్నప్పుడు ఎలాంటి పరిస్థితుల్లోనైనా తడబడకుండా స్థిరంగా ఉండగలం. తాత్కాలిక లాభాలు, ఇతరుల ఒత్తిళ్లకు లొంగిపోకుండా సరైన మార్గాన్ని ఎంచుకోవడానికి ఈ సిద్ధాంతాలే తోడ్పడతాయి.

ఒక సమస్యకు స్పష్టమైన పరిష్కారం దొరకనప్పుడు, ఏది చేయాలో పాలుపోని స్థితిలో మన విలువలనేవి ఒక దిక్సూచిలా పనిచేస్తాయి. ఇది కేవలం వేగంగా నిర్ణయాలు తీసుకోవడం గురించి మాత్రమే కాదు, జీవితంలో నిజాయితీని, స్థిరత్వాన్ని కాపాడుకోవడం గురించి కూడా వివరిస్తుంది.

**ప్రస్తుత కాలంలో దీని ప్రాధాన్యత**

ప్రస్తుత డిజిటల్ యుగంలో మన చుట్టూ ఎన్నో రకాల అభిప్రాయాలు, గందరగోళాలు నెలకుంటున్నాయి. ఇలాంటి సమయంలో మనకు ఏది ముఖ్యం అనే స్పష్టత లేకపోతే తప్పుడు నిర్ణయాలు తీసుకునే ప్రమాదముంది.

కార్యాలయాల్లో నాయకులు తీసుకునే నిర్ణయాలు ఉద్యోగులు, కస్టమర్లపై తీవ్ర ప్రభావం చూపుతాయి. సంస్థ ఆశయాలు, విలువలు స్పష్టంగా ఉన్నప్పుడు దీర్ఘకాలిక వ్యూహాలను సులభంగా ఖరారు చేయవచ్చు. అటు కెరీర్ ఎంచుకునేటప్పుడు లేదా జీవితంలో పెద్ద మార్పులు వచ్చేటప్పుడు స్థిరమైన నమ్మకాలే మనల్ని సరైన మార్గంలో నడిపిస్తాయి. తద్వారా అనవసరపు ఆందోళనలు తగ్గి, లక్ష్యంపై దృష్టి పెట్టడం సాధ్యమవుతుంది.

**స్టీఫెన్ కోవే మాటల్లోనూ ఇదే భావన**

ప్రముఖ రచయిత స్టీఫెన్ కోవే కూడా సరిగ్గా ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేశారు. "మీరు విజయమనే నిచ్చెన ఎక్కేటప్పుడు, అది సరైన గోడకే వేసి ఉందో లేదో ముందే చూసుకోండి" అని స్టీఫెన్ కోవే చెప్పారు. డిస్నీ మాటల లాగే, కోవే కూడా గమ్యాన్ని చేరుకోవడానికి ముందే మన ప్రాధాన్యతలను గుర్తించడం ఎంత అవసరమో గుర్తుచేశారు. సమాజం నిర్ణయించిన విజయాల కంటే, మన అంతరాత్మకు నచ్చిన నైతిక విలువలతో కూడిన విజయమే మనకు నిజమైన తృప్తిని ఇస్తుంది.

**నిత్య జీవితంలో ఎలా అన్వయించుకోవాలి?**

ఈ సూత్రాన్ని మన జీవితంలో అమలు చేయడం చాలా సులభం. మొదట నిజాయితీ, కరుణ, బాధ్యత, పట్టుదల వంటి వాటిలో మనకు అత్యంత ముఖ్యమైన కొన్ని ప్రధాన విలువలను గుర్తించాలి. ఒకసారి వాటిపై స్పష్టత వచ్చాక, ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఈ విలువల ఆధారంగానే అడుగులు వేయాలి. ఇలా చేయడం వల్ల మనపై మనకు నమ్మకం పెరుగుతుంది. ఇతరుల ఒత్తిళ్లకు లొంగిపోకుండా, తీసుకున్న నిర్ణయాలకు పూర్తి బాధ్యత వహించే ధైర్యం వస్తుంది.

# ఏదీ.. ప్రజాస్వామ్యం ఎక్కడ?



నీట్ పేపర్ లీక్‌పై విద్యాశాఖ మంత్రి రాజీనామా డిమాండ్ చేస్తూ జైపూర్‌లో శాంతియుత నిరసన నిర్వహించిన కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేపై అజ్ఞాత దుండగులు దాడి చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తిపైనే చేసిన దాడిగా మారింది. పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.

భారత రాజ్యాంగం పౌరులకు మాట్లాడే హక్కు, సభలు నిర్వహించే హక్కు, నిరసన తెలిపే హక్కు ప్రసాదించింది. ఈ హక్కులే ప్రజాస్వామ్యానికి వెన్నెముక. కానీ జూన్ 15, 2026న రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని శహీద్ స్మారక్ వద్ద జరిగిన సంఘటన రాజ్యాంగ స్ఫూర్తికే మచ్చ తెచ్చింది. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే జైపూర్‌లో శాంతియుతంగా నిరసన ప్రదర్శన నిర్వహిస్తుండగా.. అతని మీద అజ్ఞాత వ్యక్తులు దాడి చేసి చెంపదెబ్బలు కొట్టారు. ఈ నిరసన సీజేపీ జాతీయ ప్రచారంలో భాగంగా నిర్వహించబడింది. నీట్, సీబీఎస్ఈ, సీయూఈటీ, ఎస్ఎస్‌సీ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను డిమాండ్ చేస్తూ నిర్వహించిన శాంతిపూర్వక ఆందోళన ఇది.

దీప్కేపై జరిగిన దాడి ఒక వ్యక్తిపై దాడి మాత్రమే కాదు. అది ప్రజాస్వామ్య స్ఫూర్తిపై జరిగిన దాడి. కాక్రోచ్ జనతా పార్టీ 2026 మే 16న స్థాపించబడింది. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నిరుద్యోగ యువతను "కాక్రోచ్‌లు, సమాజానికి పరాన్నజీవులు" అని వ్యాఖ్యానించడంతో దానికి నిరసనగా ఈ సంస్థ ఏర్పాటైంది. అవమానకరమైన పదాన్నే తమ ఆత్మగౌరవ చిహ్నంగా మలచుకుంటూ "మైన్ భీ కాక్రోచ్" అనే నినాదంతో దేశవ్యాప్తంగా యువత వేదికలకు తరలివచ్చింది. ఇది కేవలం ఒక సంస్థ ఆందోళన కాదు.. వ్యవస్థపట్ల వేలాది నిరుద్యోగ, నిరాశపడిన యువత గళం. ఆ గళాన్ని హింసతో అణచివేయాలని అనుకోవం.. ఇన్నాళ్లు మనం మాట్లాడుకుంటున్న భారత ప్రజాస్వామ్యమిదేనా? అన్న ప్రశ్న మరోసారి ఉద్భవిస్తోంది.

జైపూర్ దాడి నేపథ్యాన్ని అర్థం చేసుకోవాలంటే నీట్ కుంభకోణపు లోతులు తెలుసుకోవాలి. నీట్-యుజి 2026 పేపర్ లీక్ వివాదం మూలంగా దేశంలో అతిపెద్ద వైద్య ప్రవేశ పరీక్ష రద్దు కావడంతో 22 లక్షలకు పైగా అభ్యర్థులు అయోమయంలో చిక్కుకున్నారు. రాజస్థాన్‌లోని సీకర్‌లో కోచింగ్ తీసుకుంటున్న 23 ఏళ్ల కూలీ కొడుకు ప్రదీప్ మానిచ్.. పరీక్ష రద్దు వార్త విన్న వెంటనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని కుటుంబం భూమి అమ్ముకుని, అప్పులు చేసి కొడుకు చదువు కోసం ఖర్చు చేసింది. ఇది ఒంటరి విషాదం కాదు. నీట్-యుజి 2026 పరీక్ష రద్దు తర్వాత ఆత్మహత్య చేసుకున్న ఐదుగురు విద్యార్థుల న్యాయం కోసమే దీప్కే రాజీనామాను డిమాండ్ చేస్తున్నారు.


నీట్ వివాదం ఒంటరి సంక్షోభం కాదు. ఇది ఒక నిరంతర విఫలత నమూనా. 2024లో కూడా నీట్-యుజీలో పేపర్ లీక్ అభియోగాలు, గ్రేస్ మార్కుల వివాదం, అసాధారణంగా అధిక స్కోర్లు వివాదాలు సృష్టించాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పదేపదే భద్రతా వైఫల్యాల కేంద్రంగా మారుతోంది. విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఈ విషయంలో ప్రధానమంత్రి మోదీ మౌనం ఎందుకని నేరుగా ప్రశ్నిస్తూ, పేపర్ లీక్‌లు పదే పదే జరుగుతున్నా విద్యాశాఖ మంత్రి ఎందుకు రాజీనామా చేయడం లేదని నిలదీశారు. పేపర్ లీక్ మాఫియా దేశంలో యువత భవిష్యత్తును ధ్వంసం చేస్తుంటే వ్యవస్థ నిర్లక్ష్యంగా మిగిలిపోతోంది.

ఇంతటి అక్రమాలకు వ్యతిరేకంగా యువత శాంతియుతంగా గళమెత్తినప్పుడు వారికి జవాబు హింసతో ఇవ్వడం.. ఇది కేవలం చట్టవిరుద్ధ చర్య మాత్రమే కాదు, ప్రజాస్వామ్య నైతికతపై తీవ్రమైన దాడి. మద్దతుదారులు దీప్కేను భుజాలపై మోసుకెళ్తుండగా ఇద్దరు అజ్ఞాత వ్యక్తులు గుంపులో చొరబడి అతన్ని పట్టుకుని వేదికపై నుండి లాగి పదేపదే చెంపదెబ్బలు కొట్టారు. అయితే దీప్కే స్పందన ఆదర్శప్రాయమైనది. దాడి చేసిన వారిని ఎవరూ తిట్టొద్దని, వదిలేయాలని దీప్కే వేదికపైనే మద్దతుదారులను అభ్యర్థించారు. గాంధీ, అంబేద్కర్ మార్గంలో శాంతిని ఆయుధంగా చేసుకోవడం.. ఇది హింసకు నిజమైన సమాధానం.

దాడి వెనక ఉన్న రాజకీయ హస్తం గురించి సీజేపీ తీవ్రంగా అనుమానిస్తోంది. సీజేపీ అధికార ప్రతినిధి ఒక జాతీయ పార్టీకి చెందిన వ్యక్తులే ఈ దాడి చేశారని ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు మనీష్ సిసోడియా ఇది "పిరికిపంద చర్య" అని ఖండించారు. పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. అయితే అరెస్టులు జరిగాయంటే న్యాయం జరిగినట్టు కాదు. నిజంగా బాధ్యులెవరో, వారి వెనక రాజకీయ చేతులున్నాయా అని నిర్భయంగా దర్యాప్తు జరగాలి.

జైపూర్‌లో జరిగిన దాడి ఒక ఘటన మాత్రమే కాదు, అదొక సందేశం. "మీరు అడిగితే చితకబాదుతాం" అనే హెచ్చరిక! ప్రజాస్వామ్యంలో అధికారాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉంది. ఆ హక్కును హింసతో అణచివేయాలనే ప్రయత్నం ప్రజాస్వామ్యానికి సంభవించే అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. పేపర్ లీక్ మాఫియా యువత కలలను దోచుకుంటుంటే, అదే యువత న్యాయం కోసం గళమెత్తినప్పుడు వారిపై చేయి చేసుకోవడం.. రెండూ ఒకే నాణానికి రెండు వైపులు. నీట్-యుజి 2026, సీబీఎస్ఈ, సీయూఈటీ పరీక్షల్లో జరిగిన అక్రమాలు దేశ విద్యావ్యవస్థలో వ్యవస్థాగత వైఫల్యానికి నిదర్శనం. కోట్లాది విద్యార్థులు సంవత్సరాల కష్టాన్ని, కుటుంబాల మొత్తం సంపాదనను ఒక పరీక్ష కోసం ధారపోస్తారు. ఆ పరీక్ష తుపాకీ మందు వాసన కొట్టే భ్రష్టత్వానికి బలైపోవడం.. ఇది వ్యవస్థపై ప్రజల విశ్వాసానికే ఘోర ద్రోహం. ఒక కూలీ కొడుకు తన తల్లిదండ్రుల కలల కోసం జీవితాన్ని చాలించడం.. ఈ విషాదం కేవలం ఆ కుటుంబానికి మాత్రమే కాదు, మొత్తం దేశానికి నష్టం.

ప్రజాస్వామ్యం అంటే కేవలం ఐదేళ్ళకోసారి ఓటు వేయడం కాదు. ప్రజాస్వామ్యమంటే పాలకులను ప్రశ్నించగలగడం, జవాబుదారీగా ఉంచడం, నిరసనలు శాంతియుతంగా జరిగే వాతావరణం కల్పించడం. విద్యార్థుల న్యాయమైన గళాన్ని హింసతో అణచివేయాలని ప్రయత్నించే వ్యవస్థ. ఆ వ్యవస్థ ముందు తనకు తాను ఒక ప్రశ్న వేసుకోవాలి: "మేము నిజంగా ప్రజాస్వామ్యంలో జీవిస్తున్నామా?" అభిజిత్ దీప్కే తనపై పదిసార్లు దాడి చేసినా పోరాటం ఆపనని ప్రకటించారు. ఆ నిబద్ధత ముందు, ఆ ధైర్యం ముందు.. హింస ఎప్పటికీ విజయం సాధించలేదు. చరిత్ర ఎప్పుడూ గాంధీని గుర్తుపెట్టుకుంది, హంతకులను కాదు. న్యాయంగా జీవించాలని కోరుకునే యువత కలలు నిజమయ్యే రోజు వచ్చేంత వరకూ ఈ పోరాటం ఆగదు, ఆగకూడదు!! ■



విశ్రాంతి అనేది పని చేసినందుకు పొందే రివార్డు కాదు. నిద్ర, ఆహారం వలే శరీరానికి అది కనీస అవసరం. విశ్రాంతి లేకుండా నిరంతరం పని చేస్తే ఆలోచనా సామర్థ్యం, ఏకాగ్రత క్రమంగా క్షీణిస్తాయి. తప్పులు పెరుగుతాయి, సృజనాత్మకత అడుగంటిపోతుంది. అలసిన మెదడుతో పని చేయడం.. ఖాళీ ట్యాంక్‌తో కారు నడిపినట్లే. విశ్రాంతి అంటే సమయం వృథా కాదు, అది మీ మరుసటి పనికి పెట్టే అత్యుత్తమ పెట్టుబడి. నిలకడైన ప్రదర్శన కావాలంటే విశ్రాంతి తప్పనిసరి.

-మహాదేవ

**వింతల్లో వింతలు**

# సముద్రంపై తేలియాడే నగరం



సముద్రంపై తేలుతూ సాగే పూర్తి నగరాన్ని ఊహించగలమా. అమెరికన్ ఇంజినీర్ నార్మన్ నిక్సన్ 1990లలో కలగన్న ఈ స్వప్నం ఇప్పుడు నిజమయ్యే అవకాశం కనిపిస్తోంది. ఫ్రీడమ్ క్రూజ్ లైన్ ఇంటర్నేషనల్ సంస్థ సుమారు ఒక మైలు పొడవుండే "ఫ్రీడమ్ షిప్" నిర్మించబోతున్నట్టు ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద క్రూజ్ షిప్‌కంటే పది రెట్లు పెద్దదైన నౌకలో 50,000 శాశ్వత నివాసితులు, 10,000 సందర్శకులు, 20,000 సిబ్బంది కలిపి మొత్తం 80,000 మంది జీవించొచ్చు. ఆసుపత్రి, పాఠశాలలు, బ్యాంకులు, షాపింగ్ మాల్స్.. అన్నీ ఓడలోనే! అణుశక్తితో నడిచే ఈ తేలియాడే మహానగర నిర్మాణానికి 1,600 కోట్ల డాలర్లు అవసరం.




# 'కల్కి' సీక్వెల్‌లో మరో బాలీవుడ్ భామ..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, దర్శకుడు నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన సైన్స్ ఫిక్షన్ చిత్రం 'కల్కి 2898 ఏడి' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో మనం చూశాం. మైథాలజీ టచ్‌తో వచ్చిన ఈ సినిమాకు ప్రేక్షకులు పట్టం కట్టారు. ఇక ఈ సినిమాలో భారీ క్యాస్టింగ్ నటించడం ఈ చిత్రానికి బాగా కలిసొచ్చింది. ఇప్పుడు ఈ చిత్ర సీక్వెల్‌ను సిద్ధం చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

ఈ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నుంచి బాలీవుడ్ నటి దీపికా పదుకొనె తప్పుకున్నట్లు మేకర్స్ ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. దీంతో ఆమె స్థానంలో ఎవరు నటిస్తారా అనే విషయంపై అనేక వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్రమంలో ఈ సీక్వెల్ చిత్రంలో మరో బాలీవుడ్ భామ ఆలియా భట్ జాయిన్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. ఆమె ఈ సినిమాలో ఓ స్పెషల్ రోల్‌లో కనిపిస్తుందని సినీ సర్కిల్స్ టాక్. అంతేగాక, ఆలియా భట్ ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన కొంతమేర షూటింగ్ కూడా పూర్తి చేసిందనే వార్తలు వినిపిస్తున్నాయి. మరి ఆలియా భట్ నిజంగానే కల్కి సీక్వెల్ మూవీలో నటిస్తుందా..? ఆమె ఇందులో ఎలాంటి పాత్రలో కనిపిస్తుందా..? అనే ప్రశ్నలు అభిమానుల్లో నెలకొన్నాయి. మరి ఈ విషయంపై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి.

# లైన్‌లోకి 'సింగం' డైరెక్టర్!



మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం 'ఇరుముడి' చిత్రంతో బిజీగా ఉండగా, దిల్ రాజు నిర్మాణంలో కొత్త సినిమా, వివేక్ ఆత్రేయతో ప్రాజెక్ట్, డైరెక్టర్ హరితో మాస్ ఎంటర్‌టైనర్, మారుతితో మరో సినిమా వంటి క్రేజీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టినట్లు సమాచారం.

మాస్ మహారాజా రవితేజకు ఇండస్ట్రీలో ఒక ప్రత్యేకమైన శైలి ఉంది. ఆయన సినిమా ఫలితాలతో సంబంధం లేకుండా, హిట్లూ ఫ్లాపులను అస్సలు తలకెక్కించుకోరు. ఫైనల్ రిజల్ట్ గురించి ఎలాంటి ఒత్తిడి తీసుకోకుండా, నిరంతరం వరుసగా సినిమాలు చేసుకుంటూ వెళ్లడమే ఆయన పనిగా పెట్టుకుంటారు. ప్రస్తుతం ఆయన శివ నిర్వాణ దర్శకత్వంలో 'ఇరుముడి' అనే సినిమా చేస్తున్నారు. తండ్రీ కూతుర్ల మధ్య సాగే ఎమోషనల్ అండ్ హార్ట్ టచింగ్ బంధం నేపథ్యంలో ఈ కథ తెరకెక్కుతోంది. ఈ సినిమాతో మాస్ మహారాజా ఖచ్చితంగా ఒక బలమైన కమ్‌బ్యాక్ ఇస్తారని ఆయన అభిమానులు ఎంతో నమ్మకంతో ఎదురుచూస్తున్నారు.

మూవీ మర్చండైజ్ 'ఇరుముడి' చిత్రం సెట్స్‌పై ఉండగానే రవితేజ తన తదుపరి లైనప్‌ను చాలా బలంగా సెట్ చేసుకున్నారు. టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజు బ్యానర్‌లో ఒక సినిమా చేయబోతున్నారు. ఈ చిత్రం ద్వారా ఒక సరికొత్త దర్శకుడు టాలీవుడ్‌కి పరిచయం కానుండటం విశేషం. ఈ సినిమా కథ చాలా అద్భుతంగా వచ్చిందని, పైగా దిల్ రాజు నిర్మాణ విలువలు తోడవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద మినిమం గ్యారెంటీ ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది.

ఇక కోలీవుడ్ స్టార్ డైరెక్టర్, 'సింగం' సిరీస్ ఫ్రాంచైజీతో సంచలనాలు సృష్టించిన హరి.. రవితేజ కోసం ఒక పవర్‌ఫుల్ మాస్ కథను సిద్ధం చేసినట్లు సోషల్ మీడియాలో విపరీతమైన ప్రచారం సాగుతోంది. ఇటీవలే దర్శకుడు హరి రవితేజను కలిసి ఒక లైన్ స్టోరీని వినిపించారని, ఆ కథ రవితేజకు ఎంతగానో నచ్చడంతో ప్రాజెక్ట్ ముందుకు వెళ్లే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుస్తోంది.

వేగవంతమైన స్క్రీన్‌ప్లే, హై-వోల్టేజ్ మాస్ యాక్షన్, ఆకట్టుకునే ఎమోషనల్ డ్రామాను మిక్స్ చేసి సినిమాలు తీయడంలో హరి దిట్ట. ఆయన మేకింగ్ స్టైల్‌కు, రవితేజ ఎనర్జిటిక్ బాడీ లాంగ్వేజ్‌కు కరెక్ట్‌గా సరిపోతుందని.. వీరిద్దరి కలయికలో సినిమా వస్తే అది ఒక నెక్స్ట్ లెవెల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా మారుతుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అయితే ప్రస్తుతం చర్చల దశలోనే ఉన్న ఈ ప్రాజెక్ట్‌పై హీరో కానీ, దర్శకుడు కానీ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.


## కాజల్ స్పీడ్ మాములుగా లేదుగా..!

టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ తన సెకండ్ ఇన్నింగ్స్‌లో రూట్ మార్చింది. గ్లామర్ పాత్రలకు గుడ్ బై చెప్పేసి, పవర్‌ఫుల్ అండ్ ఛాలెంజింగ్ రోల్స్‌పై కన్నేసింది. ఈ క్రమంలోనే 'స్వామి రారా' ఫేమ్ సుధీర్ వర్మ దర్శకత్వంలో ఆమె నటించిన 'విశాఖ' వెబ్ సిరీస్‌తో ఇప్పుడు ఓటీటీ వరల్డ్‌లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. ఈ సిరీస్‌లో కాజల్ ఒకేసారి రెండు భిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపించనుండటం విశేషం. ఒకవైపు అమాయకమైన గృహిణిగా నటిస్తూనే, మరోవైపు గన్ పట్టిన 'లేడీ డాన్'గా యాక్షన్ మోడ్‌లో అదరగొట్టనుంది. సుస్మితా సేన్ సూపర్ హిట్ సిరీస్ 'ఆర్య' తరహాలోనే ఈ 'విశాఖ' కూడా మైండ్ బ్లోయింగ్ యాక్షన్ డ్రామాగా సాగుతుందని ఇండస్ట్రీ టాక్. ?ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సిరీస్.. జూలై లేదా ఆగస్టులో 'జియో హాట్‌స్టార్' ద్వారా స్ట్రీమింగ్ కానుంది. ఒక పక్క ఈ వెబ్ సిరీస్ చేస్తూనే, మరోపక్క బాలకృష్ణ - గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ మూవీలోనూ




కాజల్ మెయిన్ లీడ్‌గా నటిస్తోంది. అటు సినిమాలు, ఇటు ఓటీటీ ప్రాజెక్టులతో ఈ యాక్షన్ క్వీన్ టాలీవుడ్‌లో మళ్లీ బిజీగా మారిపోయింది.

## బ్రాడ్ పిట్.. మళ్లీ అదరగొట్టాడుగా



గతేడాది ఎఫ్1 అనే సినిమాతో అదిరిపోయే విజయాన్ని దక్కించుకున్న టాప్‌స్టార్ (బ్రాడ్ పిట్) మరోసారి ప్రేక్షకులను అలరించేదుకు సిద్ధమయ్యాడు. ఆయన హీరోగా నటించిన కొత్త మూవీ హార్ట్ ఆఫ్ ది బీస్ట్ ట్రైలర్ విడుదలైంది. జె.కె.సిమన్స్ , అన్నా లాంబే, ఉబెర్ (డాగ్) కీలక పాత్రల్లో నటించగా ఫాస్ట్ అండ్ ఫూరియస్, ఫ్యూరీ, సూసైడ్ స్క్వాడ్ చిత్రాల డైరెక్టర్ డేవిడ్ అయర్ దర్శకత్వం వహించాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఈ సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ఎదుటకు రానుంది. ఈ నేపథ్యంలో గురువారం విడుదల చేసినట్రైలర్ బ్రాడ్ పిట్ అభిమానులను, ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. మిలటరీ ఆఫీసర్ తన రిటైర్మెంట్ అనంతరం తనతో పాటు ఆర్మీలో పని చేసి కాలు పోగొట్టుకున్న కుక్కతో విహార యాత్ర చేస్తుండగా హెలికాప్టర్ అలస్కా భీకర అరణ్యంలో కూలిపోతుంది. ఈ క్రమంలో హీరో, ఆ కుక్క అక్కడి ప్రతికూల వాతావరణం, పరిసరాలను అధిగమించి ఎలా తిరిగి జన సంచారంలోకి తిరిగి వచ్చారు, ఎలాంటి కఠిన పరిస్థితులను ఎదుర్కొన్నారు అనే ఆసక్తికరమైన కథకథనాలతో సినిమా తెరకెక్కించారు. సౌత్ సినిమా తాజాగా విడుదల చేసిన ట్రైలర్ సైతం సినిమా ఎప్పుడు చూద్దామా అనేలా ఆసక్తికరంగా సాగింది. వారి సర్వైవల్ కోసం ఎలా పోరాడారనే సన్నివేశాలు కూర్చో బెట్టేలా మంచి థ్రిల్లింగ్ సీన్లతో రూపొందించినట్లు అర్థమవుతోంది. ఇంకెందుకు ఆలస్యం ఇప్పుడే మీరు ఆ ట్రైలర్ చూసేయండి.

## హాట్ స్టార్!




# కొడుకును డైరెక్ట్ చేయనున్న యాక్టర్..?



తమిళ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం మోస్ట్ బిజీ యాక్టర్‌గా నిలిచాడు. ఇక ఆయన హీరోగా మాత్రమే కాకుండా డైరెక్టర్‌గా కూడా రాణిస్తూ సినిమాలు చేస్తున్నాడు. అయితే, త్వరలోనే ధనుష్ ఓ సరికొత్త సాహసం చేసేందుకు రెడీ అవుతున్నాడట. ఆయన తన పెద్ద కుమారుడు యాత్రను హీరోగా పరిచయం చేయనున్నారు. ఇక ఈ ప్రాజెక్ట్‌ను ధనుష్ స్వయంగా డైరెక్ట్ చేయనున్నాడని కోలీవుడ్ వర్గాల్లో టాక్ జోరుగా వినిపిస్తోంది. ఈ ప్రెస్టీజియస్ సినిమాను 'ఆర్‌టేక్ స్టూడియోస్', ధనుష్ సొంత సంస్థ 'వుండర్‌బార్ ఫిల్మ్స్'తో కలిసి ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను నిర్మించనుంది. ప్రస్తుతం యాత్ర యాక్టింగ్, డ్యాన్స్‌లో ట్రెయినింగ్ తీసుకుంటున్నాడు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి ఒక ప్రత్యేక టెస్ట్ షూట్ నిర్వహించనున్నారు. ధనుష్ తన ప్రస్తుత ప్రాజెక్టులను పూర్తి చేసిన వెంటనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, వేల్‌రాజ్ సినిమాటోగ్రాఫర్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. తండ్రి దర్శకత్వంలో కొడుకు గ్రాండ్ ఎంట్రీ ఇవ్వబోతుండటంతో సినీ వర్గాల్లో ఈ సినిమాపై అప్పుడే అంచనాలు పెరిగాయి.

# అభిమనులకు మెగాస్టార్ సర్‌ప్రైజ్ ఇవ్వనున్నారు

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా అభిమనులకు సర్‌ప్రైజ్ ఇవ్వనున్నారు. ఆయన నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో ఒకటైన 'శంకర్ దాదా ఎంబీబీఎస్' చిత్రం ఆగస్ట్ 22న 4కె వెర్షన్‌లో విడుదల కానుంది. వినోదం, భావోద్వేగాలు ప్రధానంగా సాగిన ఈ చిత్రాన్ని అప్పట్లో ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే! ప్రస్తుతం రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తున్న నేపథ్యంలో ఈ చిత్రాన్ని చిరు పుట్టినరోజు కానుకగా కేధార్ ఫిల్మ్స్ సంస్థ విడుదల చేయనుంది. పాత వెర్షన్ చిత్రాన్ని 4కె రిజల్యూషన్‌లో డిజిటలైజ్ చేసి కొత్త హంగులతో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. బాలీవుడ్ మూవీ 'మున్నా భాయ్ ఎంబీబీఎస్' చిత్రానికి రీమేక్‌గా వచ్చిన ఈ చిత్రానికి జయంత్ సి పరాన్జీ దర్శకత్వం వహించారు. సోనాలి బింద్రే హీరోయిన్‌గా నటించారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు.

